పునః ప్రారంభము 1968 జూన్ 1
విశ్వకవి విద్యానికేతన్
వసతి విద్యాలయము
జమిలోల్వేపల్లి :: గుడివాడ తాలూకా (కృష్ణా జిల్లా
నర్సరీనుండి మెట్రిక్ వరకుతరగతులుకలవు
వివిధ తరగతుల లోనికి అడ్మిషన్‌లు 1968 జూన్ 1 నుండి 10 వరకు.
12 సం॥లోపు బాలబాలికలకు ప్రవేశము
వివరములకు : కరస్పాండెంటు.

303131

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAK K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 58

విజయవాడ, మంగళవారం 28—5—1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

అందమునకు. నాణ్యతకు.
సింగార్ నగల నే! వాడండి!
కేటలాగు ఉచితం.
సింగార్ గోల్డ్ కవరింగ్ వర్క్స్ (రిజిస్టర్డ్)
H.O. మచిలీపట్నం (A.P.)

ఫ్రాన్స్‌లో కార్మికుల వేతనసమస్య పరిష్కారం: నేడో రేపో సమ్మె విరమణ

వివిధ అంశాలపై అంగీకారం కుదిరినట్లు ప్రధాని ప్రకటన

ట్రేడ్ యూనియన్ నాయకుల సంతృప్తి

పారిస్, మే 27:

ఎనిమిది రోజులుగా ఫ్రాన్స్‌లో ప్రజాజీవితాన్ని స్తంభింపచేస్తూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను విరమింపచేయటానికి ప్రభుత్వం, కార్మిక నాయకులు, పారిశ్రామిక సంస్థల ప్రతినిధుల మధ్య నేడు ఒక అంగీకారం కుదిరింది.

సాంఘిక భద్రత శాఖ కార్యాలయంలో 28 గంటల సంప్రదింపుల అనంతరం ఒప్పందం కుదిరినట్లు ఫ్రెంచి ప్రధాని శ్రీ పాంపెడూ ప్రకటించారు.

ఒప్పందం ప్రకారం వేతనాలను 10 శాతం పెంపు చేస్తారు. ఈ పెంపుదలను యీనెల వత్తరం రెండు దశలలో అమలు జరుపుతారు. ఆ తరువాత ప్రతి సంవత్సరం వేతనాలపై సమీక్ష జరుగుతుంది.

గంటకు కనీస వేతనం 3 ఫ్రాంకులు ఉండేటట్లు పెంపుదల ఉంటుంది. అంటే కనీస వేతనంలో 35 శాతం పెంపు ఉంటుంది. అట్లాగే పని గంటలను తగ్గిస్తారు.

ఏకధాటిగా 15 గంటలు జరిగిన నేటి సమావేశం తరువాత ఫ్రెంచి ప్రధాని శ్రీ పాంపెడో బయటకు వచ్చినప్పుడు ఆయన బాగా అలసి పోయి ఉన్నట్లు కనిపించారు. నిన్న మధ్యాహ్నం నుంచి ప్రారంభమైన యీ త్రైపాక్షిక సమావేశం రాత్రి అంతా జరిగింది.

సమావేశం అనంతరం శ్రీ పాంపెడో విలేకరులతో ప్రసంగిస్తూ వివిధ సమస్యలపై మొత్తం మీద కొన్ని పరిష్కార మార్గాలపై అంగీకారానికి వచ్చినట్లు చెప్పారు. ఇవి ఒక ఒప్పందం రూపంలో ఉండగలవు అని అన్నారు

ఒప్పందం తమకు సంతృప్తి కలిగిందనీ, యిప్పుడు సమ్మెలో పాల్గొంటున్న 80 లక్షల కార్మికులకు ఒప్పందం వివరాలను సవరించ గలమనీ కార్మిక నాయకులు అన్నారు.

సమ్మె చేస్తున్న కార్మికులు రేపు గాని, ఎల్లుండి బుధవారం గాని తిరిగి పనులలో ప్రవేశించే సూచనలు కనబడుతున్నాయి.

కార్మిక నాయకుల ప్రకటన

ఒక కొత్త ప్రధాన కార్మిక ఒప్పందం విషయంలో ఫ్రెంచి ప్రభుత్వమూ, కార్మిక సంఘాలూ, వాణిజ్య రంగంలోని సంస్థల యజమానులూ అంగీకారానికి వచ్చినట్లు కార్మిక నాయకుడొకరు నేడు ప్రకటించారు.

ప్రస్తుత సమ్మెను విరమించటానికి అవసరమైన అనేక ప్రతిపాదనలపై గూడ ఒప్పందం కుదిరినట్లు త్రైపాక్షిక చర్చలలో పాల్గొన్న కార్మిక సంఘాల తరఫున ఒక ప్రకటన చేస్తూ శ్రీ లోగర్‌లోయిట్ పేర్కొన్నారు.

కనీస వేతనాలను "యదార్థ వేతనాల"కు దగ్గరగా వుండేటట్లు సవరించటం, వేతనాల నిర్ణయంలో వయోభేదం, లింగభేదాన్ని తొలగించటమూ మొదలైన ముఖ్యాంశాలపై ఒప్పందం కుదిరింది.

సమ్మెకు లోనైన పరిశ్రమలలోని కార్మికులు సంఘాలుగా ఏర్పడి జాతీయ స్థాయిలో కుదిరిన ఒప్పందాలను ఆయాపరిశ్రమలలో అమలు చేయటానికి కృషి చేస్తారు అని శ్రీ లోయిట్ అన్నారు.



గివ్వవరంలో జరిగిన ఎన్నికల సభలో ఉపన్యసిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి—పరితోపాటు వేదికపై జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, శ్రీ కాకాని వెంకటరత్నం గార్లను కూడా చూడవచ్చు.

ఎక్సైజు నిబంధనల సవరణ బిల్లు

శాసనసభ వచ్చే సమావేశంలో ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మే 27:

ప్రస్తుతం అమలులోవున్న ఎక్సైజు నిబంధనలను సవరించటానికి, క్రోడీకరించటానికి ఉద్దేశించిన ఆంధ్రప్రదేశ్ ఎక్సైజు బిల్లు, 1968 రాష్ట్ర శాసనసభ వచ్చే సమావేశంలో ప్రవేశపెట్టడం జరుగుతుందని రాష్ట్ర ఎక్సైజు మద్య నిషేధ మంత్రి శ్రీ వెంగళ్ళ సత్యనారాయణ నేడిక్కడ విలేఖరులకు తెలియజేశారు.

అక్రమరవాణాపై తయారీని యీ బిల్లు నిరోధిస్తుందనీ, ఎక్సైజు నిబంధనలు ఉల్లంఘించినవారికి కఠిన శిక్ష విధించటానికి బిల్లు అవకాశం కలిగిస్తుందనీ శ్రీ సత్యనారాయణ తెలియజేశారు. చట్టం ఉల్లంఘించినవారికి రెండు నుంచి పదు సంవత్సరాలు కైదుశిక్షలు, రు. 1000 జరిమానా రు. 5000 జరిమానా విధించటానికి బిల్లు వీలు కలిగిస్తుంది.

మద్యం కల్తీచేసే పనిలోగాని తయారీ, రవాణా, కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన నిబంధనలు యీ బిల్లులో సవరించటం జరుగుతుంది.

కృష్ణా, చిత్తూరు జిల్లాలలో మద్య నిషేధం గత జనవరిలో కటినతరంగా అమలు చేసే కార్యక్రమం 50 శాతం విజయవంతం అయిందని మంత్రి పేర్కొన్నారు. ప్రతీ కుటుంబంలో విషాదం అనటానికి, నిబ్బంది నిధికి హానికరమైనదనే, ఎక్కువగా కారణం అని మంత్రి వివరించారు.

రాష్ట్రంలో బీర్ తయారు చేయటానికి 6 సంస్థలకు లైసెన్సులు మంజూరు చేయటం జరిగిందనీ, ఇంతవరకు ఏ ఒక్క సంస్థకూడా ఉత్పత్తి ప్రారంభించలేదనీ, అందుకని, ఫ్యాక్టరీ నిర్మాణానికి సాధ్యతకు తగ్గట్టుగా ఒక నిదానికి సరిపడేటట్లు చేయటం ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, శ్రీ సత్యనారాయణ తెలియజేశారు.

డా॥ మార్టిన్ కింగ్‌కు నెహ్రూ అవార్డు

న్యూఢిల్లీ, మే 27: హత్య గావించబడిన అమెరికా నీగ్రో నాయకుడు డా. మార్టిన్ లూథర్‌కింగ్ అంతర్జాతీయ అవగాహన పెంపొందించేదిగా అయినందుకుగాను అయనకు మరణానంతరము 1966 నెహ్రూ అవార్డు ఇవ్వడం జరిగింది.

మొట్టమొదటి నెహ్రూ అవార్డు పొందిన వ్యక్తి, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఊథాంట్. నేడిక్కడ జవహర్‌లాల్ నెహ్రూ స్మారక నిధి తరఫున ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ అవార్డును పరిచయం చేయగా ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డు కింద లక్ష రూపాయలు లేదా బహుమతి, దీనిపై ప్రదానం జరుగుతాయి. ఈ డబ్బును విదేశీ ద్రవ్యంలోకి మార్చుకోవచ్చు.

అవార్డు స్వీకరించడానికి శ్రీమతి కింగ్ అమెరికాలోని భారత రాయబారికి తమ అభిప్రాయం తెలిపారు.

అవార్డు ఇచ్చినందుకుగాను ప్రధాన మంత్రికీ, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అధ్యక్షుడు సమితికి న్యాయమిచ్చినందుకు శ్రీమతి కింగ్ కృతజ్ఞత తెలిపారు. దీనివల్ల వచ్చే మొత్తాన్ని ఏ అభివృద్ధి పథకం వినియోగించేది తరువాత తెలియజేయగలమని అమె అన్నారు. శ్రీమతి కింగ్ స్వయంగా వచ్చి అవార్డును స్వీకరిస్తారు.

శాంతి, సౌభాగ్యాలకు భారత్, న్యూజిలాండ్ దేశాలు సమష్టికృషి

ఇందిరా గాంధి వివరణ: విభేదాలున్నా ఉభయ దేశాల మధ్య సోలికలం ఉన్నాయని న్యూజిలాండ్ ప్రధాని కీత్ ప్రకటన

వెల్లింగ్టన్, మే 27:

భారత, న్యూజిలాండ్ దేశాలు శాంతి సౌభాగ్యాల సాధనకు సమష్టి కృషి చేయగలవనే తాము ఆశిస్తున్నామని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ పేర్కొంటూ వచ్చారు.

ఉభయ దేశాల మధ్య విభేదాలున్నా, సోలికలు చాలా ఉన్నాయని న్యూజిలాండ్ ప్రధాని శ్రీ కీత్ హాలోయ్‌క్ అన్నారు.

ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఆస్ట్రేలియా నుంచి రాయల్ ఆస్ట్రేలియా వైమానిక దళం బి—ఎమ్—111 విమానంలో ఇక్కడికి వచ్చారు.

విమానాశ్రయంలో న్యూజిలాండ్ ప్రధాన మంత్రి శ్రీ కీత్ హాలోయ్‌క్, ఆయన సతీమణి, భారత హైకమిషనర్ శ్రీ ఎస్. ఎస్. చోప్రా ప్రభృతులు ప్రధానికి విమానాశ్రయంలో స్వాగతం ఇచ్చారు.

స్థానికంగా ఉన్న రెండు వందల మంది భారతీయులు జాతీయ పతాకాలను ఎగురవేస్తూ శ్రీమతి గాంధికి స్వాగతం చెప్పారు. ప్రధాని విమానం నుంచి దిగగానే వీరు హర్షధ్వానాలు చేశారు.

న్యూజిలాండ్ స్థానిక ప్రధానాధికారులను, పదేశాల రాయబారులను ప్రధానికి పరిచయం చేశారు.

శ్రీమతి గాంధి అధికార లాంఛనాలను పక్కకు నెట్టి, విమానాశ్రయం వద్దనే వెళ్లి అక్కడ గల భారతీయులకు కృతజ్ఞత తెలిపారు.

శ్రీమతి గాంధికి న్యూజిలాండ్ ప్రధాని మంత్రులను, రాయబారులను పరిచయం చేశారు.

ఆసియా—పసిఫిక్ ప్రాంతంలో శాంతి, అభివృద్ధికి సంబంధించిన మన సమిష్టి ఉద్దేశాల పట్ల, ఉభయ దేశాలు పరస్పర సక్షేమ తప్పదని న్యూజిలాండ్ ప్రధాని కీత్ హాలోయ్‌క్ శ్రీమతి గాంధికి స్వాగతం చెప్పుతూ అన్నారు.

భారత, న్యూజిలాండ్ దేశాల మధ్య పోలికలతోపాటు విభేదాలు కూడా ఎక్కువగా ఉన్నాయన్నారు. ఉభయ దేశాలమధ్య సమాజ సంబంధమైన సౌద్దతా ఉందన్నారు. మన దేశాలు దూరంగాఉన్నా, ఉభయులమూ ఆసియా—పసిఫిక్ ప్రాంతంలోని వారమే అన్నారు.

శ్రీమతి గాంధి పర్యటనవల్ల ఉభయ దేశాలు సమష్టిహితంకాగలవనే ఆశిస్తున్నామన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి అధునాతన పార్టీ ప్రసారాలను ప్రస్తావించి, భారత, న్యూజిలాండ్ దేశాలు యిప్పుడు పొరుగు దేశాలే అన్నారు. అందువల్ల ఒకరి సహకారం అర్థం చేసికొని, మనదేశాల శాంతి శ్రేయస్సులను సమిష్టిగా కృషి చేయడం అవసరమన్నారు.

సిడ్నీ నుంచి ప్రయాణం

ఆస్ట్రేలియానుంచి ప్రధాని న్యూజిలాండ్‌కు బయలుదేరివస్తుండ సిడ్నీలో ఆస్ట్రేలియా ప్రధాని తరఫున రక్షణమంత్రి శ్రీ లాలోయ్ టైల్ సీడ్ గారు ఇచ్చారు.

తమ పర్యటనలో పాల్గొన్న పత్రికా ప్రతినిధులకు ప్రధాని కృతజ్ఞత వ్యక్తం చేస్తూ, వారు తమపట్ల ఎంతో స్నేహభావంతో వ్యవహరించారన్నారు. భవిష్యత్తులో పత్రికలు తోడ్పడగలవనే ఆశిస్తున్నామన్నారు.

ఆస్ట్రేలియా ప్రభుత్వానికీ, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

న్యూజిలాండ్ ప్రధాని కీత్ హాలోయ్‌క్ తమ పర్యటనలో ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ జాన్ గోర్టన్ తమ పట్ల చూపిన ఆదరణకు కృతజ్ఞత తెలిపారు.

గంగానది ప్రాజెక్టులపై భారత్, పాక్ విభేదాల తీరు

సమిష్టి ప్రకటనలో వివరణ

న్యూఢిల్లీ, మే 27:

తూర్పు నదుల నీటి వినియోగంపై యీ నెల 13 వ తేదీ నుంచి భారత పాకిస్తాన్ దేశాల మధ్య జరిగిన సంప్రదింపులపై నేటి ఉదయం సంయుక్త ప్రకటన వెలువడింది.

ప్రభుత్వ స్థాయిలో యీ చర్చలు కొనసాగాలని పాకిస్తాన్ కోరగా, ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక వివరాలలోని లోపాలను చక్కచేయడానికి నిపుణుల స్థాయిలో చర్చలు జరగాలని భారత దేశం సూచించింది.

ఈ సంయుక్త ప్రకటనపై భారత ప్రతినిధివర్గ నాయకుడు, నీటిపారుదల విద్యుత్ శాఖ సహాయకార్యదర్శి అయిన శ్రీ బలేశ్వర్ నాథ్, పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు, ఆ దేశపారిశ్రామిక, సహజవనరుల శాఖ కార్యదర్శి అయిన శ్రీ ఎస్. ఎస్. జాఫ్రీ సంతకాలు చేశారు. ఈ ప్రతినిధులు రాత్రి బాగాపొద్దుపోయేవరకు సమావేశాలు జరిపారు. సమిష్టి ప్రకటనపై రాత్రి 2.30 గంటలకు సంతకాలు చేశారు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గం నేటి ఉదయం ఇక్కడినుంచి స్వదేశానికి బయలుదేరి వెళ్లింది.

ఈ ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

గంగానదిపై ప్రాజెక్టులకు సంబంధించిన వివిధ విషయాలపైన ప్రధానంగా చర్చలు జరిగాయి. తూర్పు నదికి సంబంధించి, ఉభయ దేశాలకు సంబంధించిన ఇతర సమస్యలపైన కూడా సంప్రదింపులు జరిగాయి.

అనేక ప్రాజెక్టులపై మరికొన్ని వివరాలను పరస్పరం అందజేసికొన్నారు.

ప్రాజెక్టులకు సంబంధించిన పరిశీలనలోని సమాచారంలోని ఇంకా లోటు ఉన్నదని భారత ప్రతినిధివర్గం భావిస్తూ, లోటును భర్తీచేయడానికి నిపుణుల స్థాయిలో చర్చలు జరగాలని సూచించింది.

నిపుణుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని పాకిస్తాన్ ప్రతినిధి వర్గం పేర్కొంటూ, ఈ వివరాలను పరస్పరం అందజేసికొనడం చూస్తుంటే సాగుతున్నదృష్ట్యా ఇప్పుడు అవసరమైన వివరాలపై ఉన్న దృష్ట్యాను, ఈ విషయం అత్యంత ప్రధానమైన దశను చేరడం వల్లనూ సమస్యలపై ఉభయులకు ప్రయోజనకరమైన పరిష్కారమార్గాలను కనుగొనాలని ప్రభుత్వాలకు సిఫార్సులు చేయాలని పాకిస్తాన్ ప్రతినిధివర్గం భావించింది.

చర్చలు సుదీర్ఘంగా జరిగాయి. ఇవి సుహృద్భావ వాతావరణంలో జరిగాయి.

గంగానదిజలాలపై భారత్ హక్కు

భారత ప్రభుత్వ నీటిపారుదల విద్యుత్ శాఖ కార్యదర్శి శ్రీ వి. శ్రీధరి గతరాత్రి ఢిల్లీలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఎండాకాలంలో గంగ నదిలో 38 శాతం నీరు మాత్రం ప్రవహిస్తుందనీ, అందువల్ల తూర్పుపాకిస్తాన్‌కు గంగానదినీరు అందటం లేదనీ పాకిస్తాన్ ప్రకటించి వర్గం నాయకుడు

(మిగతా 4 వ పేజీలో)

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ మే 27:

నేటి అత్యధిక ఉష్ణోగ్రత 110 డిగ్రీలు (ఫారన్‌హీట్) ఉన్నది.

అధికార భాషగా తెలుగు అభివృద్ధికి పత్రికల తోడ్పాటు

వరంగల్లు రచయితల సభలో మంత్రి శ్రీ నరసింహారావు విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

వరంగల్లు, మే 27 : రాష్ట్ర అధికార భాషగా తెలుగు అన్ని రంగాలలోనూ పూర్తిగా అమలులోకి రాక పోవటానికి ప్రధాన కారణం, ఇంత వరకు పాలనలో ఉన్న అసంఖ్యాకమయిన ఇంగ్లీషు పదములు తెలిగించి లేక పోవటమేనని అధికార భాషా వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న రాత్రి ఇక్కడ అన్నారు.

కొత్త భావాలు కొత్త అర్థాలకు అనుగుణంగా మారుతూ పదజాలాన్ని అభివృద్ధి తెలుగులో రూపొందించుటానికి పత్రికా రచయితలు ప్రభుత్వంలో లోపభూయిష్టమైన అవరం పరిష్కరించగలని మంత్రి చెప్పారు.

వరంగల్లు జిల్లా రచయితల ఆధ్వర్యం లో జరిగిన సభలో మాట్లాడుతూ "తెలుగు అధికార భాషగా ఎంతో ఉత్సాహంతో పిల్లు తెలుగు చట్టం చేసుకొన్నాము. దాని తరువాత పర్యవసించి, నిర్వహించిన పాలన బాధలు చూస్తుంటే దాని అమలు కావటానికి ఎంతో సమయం, సానుభూతి అవసరమని అనిపిస్తున్నది." అని, శ్రీ నరసింహారావు అన్నారు.

"పత్రికా రచన" గురించిన సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ మంత్రి పై విధంగా చెప్పారు.

తెలుగు అధికార భాషగా అమలు చేయటానికి, ప్రభుత్వం చేస్తున్న కృషి సత్వర ఫలితాలను సాధించాలంటే, పత్రికా రచయితలు దోహదం చేయగలరనీ, ఇది వారి కర్తవ్యంగా భావించి ప్రభుత్వంతో సహకరించాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

"ఈ విషయంలో మీరు సహకరిస్తే ప్రభుత్వం స్వాగతమే" అని ఆయన చెప్పారు.

ఇంగ్లీషు భాషలోవున్నట్టుగా తెలుగులో కూడా ఒక్క పదానికి అనేకమైనంత అర్థాలు వచ్చే టట్టుగా తెలుగులో అనువదించడంతో తెలుగులో వచ్చే సంశయాలు ఇంగ్లీషుద్వారా తీర్చుకుందామని అని చెరుకో కాలంగా, ఆ పదములు తెలుగులోనే అనువదించే వ్యాకరణాలు, నిఘంటువులు ఇచ్చి అందినా స్పష్టం చేయాలనీ, అలా చేయటానికి విముఖంగా ఇంగ్లీషు పదములతోనే నిమ్మళితం చేస్తూ పోతే తెలుగు భాషకు అన్యాయం చేసినట్టు అవుతుంది.

(మిగతా 2 వ పేజీలో)

దేశవ్యాప్తంగా నెహ్రూ నాల్గవ వర్ధంతి

న్యూఢిల్లీ, మే 27: స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ నాల్గవ వర్ధంతిని నేడు దేశవ్యాప్తంగా జరుపుకున్నారు. అక్షరాలతో ప్రజలు తమ ప్రియతమ నాయకునికి శ్రద్ధాంజలి ఘటించారు. ఢిల్లీలో, ఆయన సమాధివద్ద పుష్పగుచ్ఛాలను అలంకరించారు.

జవహర్‌లాల్ నెహ్రూ కట్టిన సూరజ్ కుండ్ పార్కులో నాలుగు సంవత్సరాలయింది. నాలుగు సంవత్సరాలక్రితం నేడే 27వ తేదీన భారత ప్రజానీకాన్ని దుఃఖసాగరంలో ముంచి ఆయన వెళ్లిపోయారు. న్యూఢిల్లీలో నేటి తెల్లవారుజామున మంచికూడా పరుచుకుంటూ, ప్రశాంతంగా, చిల్లగా చేయలో పూర్వ సన్నివేశాలలో నెహ్రూ జవహర్ శాంతివన్‌కు వెళ్లి "శాంతి ప్రార్థనలు" కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

రాష్ట్రపతి డా. జాకీర్ హుస్సేన్, మంత్రులు, దౌత్య ప్రతినిధులు, పార్లమెంటు సభ్యులు నేటి ఉదయం శాంతివన్‌కు వెళ్లి జవహర్‌లాల్ నెహ్రూ స్మృతికి శ్రద్ధాంజలి ఘటించారు.

నెహ్రూ నాల్గవ వర్ధంతి సందర్భంగా శాస్త్రీయ, మానవతా విద్యల రంగంలో విశేష కృషి చేసిన ఆరుగురు విద్యావేత్తలకు జవహర్‌లాల్ నెహ్రూ స్మారకనిధి వారు ఉత్తమ నెహ్రూ పురస్కారాలు బహూకరించారు.

ప్రజాస్వామ్యం, మత సామరస్యం, శాంతి, మానవ హక్కులు, స్వేచ్ఛ, సోదరత్వంపై నెహ్రూ భావాలను తెలిసే విధంగా నేటి రాత్రి ఢిల్లీ మూర్తి భవనం ప్రాంగణంలో జరుగుతుంది. మషాయిరాలో ప్రముఖ హిందీ, ఉర్దూ కవులు పాల్గొంటారు.

నేటి మధ్యాహ్నం పార్లమెంట్ హౌజుల్లోని భారత ప్రధాని, జ్ఞానీ జైల్ సింగ్ నెహ్రూ కుమార్తె అయిన శ్రీమతి ఇందిరాగాంధి ఎర్రకోట ప్రాంగణంలో పాల్గొనటం నెహ్రూ స్మృతి తో నేడు జరుగుతున్నారు.

ఖమ్మంజిల్లాలో నెహ్రూ వర్ధంతి

ఖమ్మం, మే 27 : పరిషత్‌లోని భారత జాతీయ కాంగ్రెస్ కార్యాలయంలో నేడు జరిగిన నెహ్రూ వర్ధంతి సభలో భారతీయులు తమ శ్రద్ధాంజలి ఘటించారు.

సమావేశంలో పాల్గొన్న పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు నెహ్రూ కుమార్తె అయిన శ్రీమతి ఇందిరాగాంధి ఎర్రకోట ప్రాంగణంలో జరుగుతున్న నెహ్రూ వర్ధంతి సభలో పాల్గొనటం నెహ్రూ స్మృతి తో నేడు జరుగుతున్నారు.

హరిజన వాడకుడు రాణ్ సింగ్

సూర్యానారాయణ మంత్రిగా ప్రమాణస్వీకారం

నందేడ్, మే 27 : హరిజన నాయకుడు శ్రీ రాణ్‌సింగ్ నేడు బ్యాంకర్ సంస్థకర్త అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేశారు.

అధ్యక్షుడు శ్రీ డి.డి. దక్షకర్తి, సమాజంలో శ్రీ బ్యాంకర్ ఉపాధ్యక్షులు శ్రీ రాణ్‌సింగ్ చేత ప్రమాణస్వీకారం చేయించారు.

పూజ్యులైన భర్తగారు బోలిరాజు అమ్మవారి ప్రసాదరావు గారికి
నేడు మన్ను పిల్లలను వదలిపెట్టి వెళ్ళిపోయారు. ఈ రోజు వరకు మీరు ఎన్నడు దుఃఖపడి తెలియలేదు. ఎప్పుడూ మేము ఇంటికి వస్తే అడ్డెలువారుక అష్ట కష్టములు పడుతూ బ్రతుకులు చేయుచూ మన యిద్దరు పిల్లలను పోషించుచూ వచ్చినారు. చెడ్డపిల్ల ఏ అల్లరిల్లాగు పనులు చేయుచుండి ఉన్నది. కాని స్థిరాస్తి పిల్లలనేక గుణములను క్షమించుగుణములు అధికము అని నెరిమ్మాలము లేకున్నది. కనుక గనుకు మిమ్మల్ని మీరు స్వర్గం బయలుదేరివెళ్ళి యిరుపోతిరి. రేపటి జరుగబోవు పరిణామములు పరిణామములు అంటుకూడా బాధపడుతూ మిమ్మల్ని మీరు పిలుచుకుంటూ తెలియ చేయుచున్నాము.
రాజమండ్రి, విజయవాడ—2. } జోతిరాజు పరలోక అనే శకుంతల
పిల్లలు.

మే 31 విడుదల
విజయ భారతి ఒక్కడు నిర్మించు
మాయామంచిరం
సర్వశ్రీ యోగానందగారు
ఛాయాగ్రహణం.

తప్పకచూడండి!
ఏవిఎమ్ ప్రదర్శనలు
రాము
AVM PRODUCTIONS

కావలయును

తెలుగు, ఇంగ్లీషు, షార్టు హ్యాండు టైపు నేర్చుకోదలచు టకు టీచర్లు కావలయును. ఆసక్తిగలవారు బట్టి జీతము నిర్ణయించబడును. 1.1.68 లోపల అప్లికేషన్లు చేరవలయును. వ్యవస్థాపక ప్రిన్సిపాల్ గారిని కలుసుకొని వెళ్లగలరు. 6—6—68 నుండి క్లాసులు ప్రారంభము.

ప్రిన్సిపాల్,
శ్రీ రామ బ్యూటోరియల్ కాలేజి,
ఏబీరు రోడ్డు, విజయవాడ—2

ట్రాన్సిస్టర్లు

నెలకు రు. 10 ల వాయిదాల పద్ధతిన జపాన్ మోడల్ ఆల్‌వర్లీ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్లు సొంతంకండి. Prince Traders. P. Box 1406, Delhi-6.

కావలెను

పార్వతీపురం ఆర్. సి. ఎం. సెంట్. బాన్సు హైస్కూలు పాఠశాలకు పూర్తి అర్హతలు గల గ్రేడ్ I, II తెలుగు సైన్సు ఉపాధ్యాయులును, పూర్తి అర్హతయును, అనుభవమును గల ప్రధానోపాధ్యాయులును కావలెను. దరఖాస్తులు 10—6—68 లేదీలోగా కరస్పాండెంటు వారికి పంపుడూ రాసిలు శ్రీకాకుళం జిల్లా D.E.O. గార్కి పంపకోరుతున్నారు.
కరస్పాండెంటు.

అద్దెకు

ది కృష్ణా మర్కంటైల్ రైసు ఫ్యాక్టరీ లిమిటెడ్, గుంటూరు

అద్దెకు కాంట్రాక్టు వేయ నోటీసు

గుంటూరు ఫ్యాక్టరీస్ వార్డులోని పైరైసు ఫ్యాక్టరీని కంట్రాక్టుగా అద్దెకు యిచ్చుటకుగాను యీ నెల 31వ తేదీ శుక్రవారము సాయంకాలము 6 గంటలవుండే సమయ ఫ్యాక్టరీ వద్ద బహిరంగమైన అద్దె కంట్రాక్టు పాట పెట్టబడును. గాన పాట పెట్టదలచిన వారు పాట కాలమందు రు 1000/—యెయ్యి రూపాయిలు ధరావతు చెల్లించి పాట పెట్టుకొనవచ్చును. ఫ్యాక్టరీని చూచుటకున్నూ ఇతర వివరములకున్నూ గుంటూరు గ్రామములో శ్రీమిట్టపల్లి వెంకట కోటయ్య గారిని కలిసి తెలుసుకొనవచ్చును. పాట షరతులు పాట కాలమందుతెలియు చేయబడును.
మిట్టపల్లి వెంకట కోటయ్య,
మేనేజింగు డైరెక్టరు
గుంటూరు.
తేది 21—5—68,

భట్లపెనుమర్రు గ్రామపంచాయితీ వేలం ప్రకటన

Roc. No. 3/68 Dt. 24—5—68

కృష్ణాజిల్లా దివితాలూకా భట్లపెనుమర్రు గ్రామ పంచాయితీ ఏరియాలోని భట్లపెనుమర్రు గ్రామ పంచాయితీకి చెందిన ధర్మాదాయము తాలూకు చలసానివారిచెర్వు క్రింద ఉన్న రీ: సు: నెం 27—2 & 36—2 క్రింద ఉన్న తేరీవల్లపుభూమి యి2—44 సెంట్లు వలసాయపు పాక్కు (సాగు చేసుకొనుట ద్వారా లభించునది)ను, 1968—69 సం: కు 1378 ఫసలి 1 సం:కు మాత్రము యీ దిగువ సంవత్సరము చేసిన వారివేగాని వారి బాధ్యస్తులచేగాని 30—5—68 వ తేదీ సా: 3 గంటలకు పంచాయితీ కార్యాలయము వద్ద బహిరంగ వేలము పాట విక్రయించబడును. చెల్లించ వలసిన దరావతు రు: 200/—లు. వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనగలరు.
చలసాని అనసూయా దేవి,
సర్పంచ్ & ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇన్‌ఛార్జి.

ట్రైయినింగు

విజయవాడ కో—ఆపరేటివ్ ట్రైనింగు ఇన్‌స్టిట్యూట్ లిమిటెడ్, విజయవాడ—3

విజయవాడ కో—ఆపరేటివ్ ట్రైనింగ్ యిన్‌స్టిట్యూట్‌లో 1—7—68 నుండి 31-5-69వరకు సహకారశిక్షణాలు ప్రవేశపబడును. ఈ క్రింది అర్హతలుగల దరఖాస్తుదారులు దరఖాస్తులనుఅచ్చుపారములో 26.6.1968తేదీలోగా శిక్షణాలయమునకుచేరునట్లు పంపవలెను.
అర్హతలు:— ఎస్. ఎస్. ఎల్. సి. లేదా మెట్రిక్యులేషన్ లేదా 11వ తరగతి ఉత్తీర్ణులయి, యూనిపర్సిటీ (జనేశము నిమిత్తము అర్హులైనవారు లేదా ఆంధ్రప్రదేశ్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు కూర్చొనుటకు తగిన అర్హతలు కలిగిన అభ్యర్థులు పరిపాలకో—ఆపరేటివ్ డిపార్టుమెంటులోగాని, కో—ఆపరేటివ్ సంఘములలోగాని కనీసము 3 సంవత్సరములు తక్కువకాకుండా పనుచూస్తున్నవారు కలిగియుండి ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో—ఆపరేటివ్ యూనియన్, హైదరాబాదు వారిచే కనిన విద్యార్థులనుండి మినహాయింపు పడినవారు, దరఖాస్తులు సంపుకొనవచ్చును. 1968 జూలైనెల 16వ తారీఖునకు 18 సంవత్సరముల వయస్సు నిండియుండవలెను. ఈ శిక్షణాలయములో ప్రవేశంపుటకు కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల పరిపాలనలోని కృష్ణా, గుంటూరు, నెల్లూరు మరియు పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం తాలూకా వారికి మాత్రమే అర్హతకలదు. 1968—69 సంవత్సరములో ఈ శిక్షణాలయమందు శిక్షణ పొందువారికి, ప్రభుత్వ స్కాలర్‌షిపు యివ్వబడదు. అచ్చుదరఖాస్తు ఫారములు ఈ క్రింది వారినుండి మనిఆర్డరుద్వారా రు.3—20ను చెల్లించినగాని లేక ప్రతిరోజుబాబుదయం 10గంటలనుండి సాయంత్రము 5గంటలవరకు స్వయముగా ఆఫీసులో రు. 3 లుచెల్లించిగాని పొందవచ్చును. పోస్టులు ఆర్డర్లు అంగీకరించబడవు.
టి. జె. శామ్యూల్‌రాజు, బి. ఎ., బి. ఎల్. ప్రిన్సిపాలు, డివ్యూటీ రిజిస్ట్రారు— ఆపరేటివ్ ట్రైనింగు యిన్‌స్టిట్యూట్, విజయవాడ—3

సర్గోధ జిల్లాలో అభివృద్ధి పథకాలు

రాష్ట్రప్రభుత్వంచె 6.19 లక్షలు మంజూరు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 27: పల్లాండ జిల్లాలో నాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేని కారణంగా నివిధ పథకాలు కార్యక్రమాలు చేపట్టేందుకు రాష్ట్రప్రభుత్వం 16.49 లక్షల రూపాయలు మంజూరు చేసింది.

బల్కపరిషత్, పంచాయితీ సమితులుచేపట్ట మిగులపోయిన కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రభుత్వం ఈ మొత్తం నియోగిస్తారు. ఉత్పత్తికి దోహదం చేసే, కార్మిక ప్రాధాన్యత భరితమైన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు.

చిన్న నీటిపారుదల పథకాలలో గుర్తించిన నీటిపారుదల విషయంలో పంచాయితీ సమితులకు బదులుగా పంచాయితీ సమితులలో రక్షిత నీటిసరఫరా పథకాలకుగాను 74 లక్షల రూపాయలు కేటాయించారు.

చిన్న నీటిపారుదల పథకాలకు 5,28,526 రూపాయలు కేటాయించారు. 1968 జూన్ నెలాఖరుకు ఈ గ్రాంటులు వినియోగించుకొని, మరుసటి ఉపయోగానికి తీసుకుని రావాలని తంపెట్టారు. గ్రామాలలో మంచినీటికొరత నివారణకుగాను గ్రామీణ ఎటివస్తులు కార్యక్రమానికిగాను 3,76,000 రూపాయలు కేటాయించాలని నిశ్చయించారు.

ఈ గ్రాంటులను సకాలంలో వినియోగించుకొని, అన్నిరకాల పనులను అనుకున్న జరుపడంద్వారా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగాన్ని నివారించాలని అన్ని సమితుల అధ్యక్షులకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

—:o:—

జిల్లా మండలిబిల్లుపై ఫెడరల్ పార్టీ పట్టుదల

ప్రభుత్వంనుంచి వైదొలగి బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఓటుకు నిర్ణయం

కొలంబో, మే 27: బడ్జెట్‌కు ముందుగా పార్లమెంటులో జిల్లా మండలిలో బిల్లును ప్రభుత్వం ప్రతిపాదించకపోతే ప్రభుత్వం నుంచి వైదొలగి బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఓటు చేయడానికి తమిళ ఫెడరల్ పార్టీ నిశ్చయించింది.

జాఫ్నాలో నిన్న జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో యీ నిర్ణయాన్ని తీసుకున్నారు. సాధారణంగా బడ్జెట్‌ను జూలైలో పార్లమెంటులో ప్రతిపాదిస్తారు.

—:o:—

పట్టాలు తప్పిన గూడ్సు వెయిల్ రైలు బండ్లు

బొంబాయి, మే 27: సెంట్రల్ రైల్వేలో నేటిఉదయం రెండు రైలుబండ్లు పట్టాలు తప్పడంవల్ల మెయిన్‌లైనుపైన, లోకల్ లైనుపైన రాకపోకలకు అంతరాయం కలిగింది. ఎవరూ గాయపడలేదు.

బుండెర్ స్టేషన్ వద్ద నేటి ఉదయం 6.0 గంటలకు ఒక గూడ్సుబండి పట్టాలు తొలగింది. అందువల్ల మధ్యాహ్నం—బొంబాయి మెయిల్‌లైనుకు లోకల్‌లైనుకు తరలించారు.

మస్జిద్—బుండెర్ వద్ద మెయిన్‌లైను పైన్రెండవ తుంటగా ఇంకొక రెండు భోగీలు పట్టాలు తప్పుకున్నాయి. దీనితో రాకపోకలు నిలిచి పోయాయి. ఆటంకాలను తొలగించే కార్యక్రమాన్ని సెంట్రల్ రైల్వేవారు వేగవంతగా సాగించారు. సాయంత్రానికి రాకపోకలు పునరుద్ధరణ జరుగు తుంది.

కుర్లాదు మెయిల్ ప్రయాణికులు మస్జిద్—బుండెర్ స్టేషనుకు నడవవలసి వచ్చింది. మెయిన్‌లైన్ జిల్‌అర్బన్‌రైళ్లు రైలుబండ్లవద్ద ఆగిపోయాయి.

—:o:—

న్యూఢిల్లీ, మే 25: 17 నిర్ణ ఢిల్లీ విద్యార్థి శ్రీ ప్రకాశ్ చంద్ర ఉదయకుమార సంబంధించి పాకిస్తాన్ ప్రభుత్వంతో భారత విదేశ వ్యవహారశాఖ చాలా సందర్భోచిగా సమావేశాన్నిచేసి జరుపుతుంది సర్వసంబంధ సభ్యులు శ్రీ వి. ఎన్. సింధి చేసిన ఆరోపణను అధికార బృందం తారు గమనించింది.

ఈ విషయాన్ని గురించి పాకిస్తాన్ విదేశాంగ శాఖలో ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషనర్ ఇరాన్‌హూర్కు సంప్రదింపులు జరిపారని వీరు చెప్పారు.

ఏజెంట్లు కావలెను

ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రపత్రిక, దినపత్రిక సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి సొంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ ఏజెంట్లు కావలెను.

ఊరు	జిల్లా
సికాబాద్	— మెదక్
సంగారెడ్డి	— కృష్ణా
పిడుగురాళ్ళ	— గుంటూరు
నెల్లూరు	— "

మేనేజర్ ఆంధ్రపత్రి

అల సంఖ్యాత పరాలసమాఖ్య

అక్టోబరులో హైదరాబాద్‌లో సదస్సు ఏర్పాటు

హైదరాబాద్, మే 27: అల్పసంఖ్యాక, బలహీనవర్గాల అఖిలభారత సమాఖ్య సదస్సు వచ్చే అక్టోబరులో ఇక్కడ జరుగుతుంది. సదస్సు శాశ్వత ప్రతిపాదికపై రూపొందించడానికి మొట్టమొదటి అధ్యక్షుని ఎన్నుకోవడానికి ఈ సదస్సు జరుగుతున్నది.

కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య ఈ వ్యవస్థకు ప్రారంభక అధ్యక్షులుగా ఉండడానికి అనుమతించారని అర్థ వైజ్ఞర్ల సంఘం అధ్యక్షులు శ్రీ సయ్యద్ నసీర్‌హుసేన్ పేర్కొన్నారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలోగల పలువురు ప్రముఖులు, కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు తమకు చేదోడుగా ఉన్నారని శ్రీ అన్వర్‌హుసేన్ చెప్పారు. అల్పసంఖ్యాక, బలహీనవర్గాలను వ్యవస్థీకరించడమే తమ సంస్థ ముఖ్య కార్యక్రమమన్నారు. సమాఖ్య ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉంటుంది. దేశం అంతటా శాఖలు ఉంటాయి.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీయుతులు టిఎస్ కె. విజయరత్నం, ఎస్. నాగప్ప, పి. జోసెఫ్‌రెడ్డి, డాక్టర్ ఇ.జి.మోరిస్, సైయీద్ మస్తాన్‌హుస్సేన్, సర్దార్‌మనకసింగ్‌విస్తార్, అక్రముద్దీన్ ఎం.ఎల్.సి., టి. ఆంజయ్య ఎం.ఎల్.ఏ., బి. రాజారావు ఎం.ఎల్.ఏ., బి. సిద్దయ్య ఎం.ఎల్.ఏ.,పంషిర్‌బేగ్ ఎం.ఎల్.సి., డాక్టర్ మీర్ సిద్దత్ అలీఖాన్, సైయీద్ హుస్సేన్, మహమ్మద్ అలీఖాన్, ఫిరోజ్ జాఫర్ అలీ, డాక్టర్ మీర్‌వాలీ ఉద్దీన్, డాక్టర్ అబ్దుల్ మన్నాన్, జవల్ అహమ్మద్, నాసిర్ ఎన్. చెన్నీ, డి.ఎ. బనాజీ, డాక్టర్ రస్టమ్, ఇనైత్ సర్దార్ కేమ్‌సింగ్ సర్దార్ గురుముఖ్‌సింగ్, కర్నల్ సుదర్శన్‌సింగ్‌లు సమాఖ్యలో పనిచేస్తున్నారు.

ఇందిరాగాంధి అందం ఆకర్షణ

సిడ్నీ, మే 27: ఏడాది క్రితం శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడి నుంచి న్యూజిలాండ్‌కు బయలుదేరే ముందు సిమానాశ్రయంలో చేరిన ఆస్ట్రేలియా పత్రికలు "మీరు అందంగా ఉన్నారు, ఆకర్షణీయంగా ఉన్నారు" అని పేర్కొన్నారు.

శ్రీమతి గాంధి సిమానా ఎక్కబోతూండగా, ఆస్ట్రేలియన్ మహిళా బృందం ఒకటి ఆమె పక్కన నిలిచింది. వారలో ఒకరు "మీరు అద్భుతంగా ఉన్నారు, అందంగా ఉన్నారు" అని పేర్కొంది.

శ్రీమతి గాంధి చిరునవ్వు నవ్వి ఆ మహిళలను గురించి ప్రధాని మరియు అదే విధంగా పేర్కొన్నారు.

సిమానాశ్రయానికి ప్రధాని వచ్చి నప్పుడు చాలా అలసి పోయినట్లు కనిపించారు. అప్పుడామె డిప్లొమాలో ఎంబ్రాయిడరీ చేసిన నల్లని చీరను ధరించారు. సిడ్నీలోని కొద్ది మంది భారతీయులు శ్రీమతి గాంధికి విజ్ఞాపన చెప్పడానికి సిమానాశ్రయానికి వచ్చారు. ప్రధాని త్రోవలో కలుసుకోవడానికి, వారితో మాట్లాడారు.

తాతాసంస్థ సంకల్పించిన భారీ ఎరువుల కర్మాగారం

ప్రణాళికా సంఘం వైముఖ్యం

న్యూఢిల్లీ, మే 27: రు. 166 కోట్ల వ్యయంతో తాతా సంస్థ నిర్మించడానికి ప్రతిపాదించిన ఎరువుల కర్మాగారానికి ప్రణాళికా సంఘం నిట్టనిలువుగా తన అనుమతిని తెలియపరచింది. కొద్ది మంది చేతులలో సంపద కేంద్రీకృతం కారాదనే సూత్రానికి ఇది భంగం కాగలదనే ప్రధాన కారణం తెలిపి ప్రణాళికా సంఘం ఈ కర్మాగారానికి తన అనుమతిని వ్యక్తంచేసింది.

కేంద్రప్రభుత్వం ఈ కర్మాగారం ప్రతిపాదనను ప్రణాళికా సంఘానికి న్యాయ్యల నివేదిత్తం అందజేసింది.

ఈ కర్మాగారానికి ప్రణాళికా సంఘ వైముఖ్యం కొద్ది కాలంగా ఎదితం అయినందుకు కాని ప్రభుత్వానికి ఇటీవలనే తన అభిప్రాయాన్ని తెలియజేసింది.

ఒక్కయాజకూర్యం క్రింద భారి కర్మాగారం అనుమతించే బదులు, ఎరువుల పరిశ్రమలో గుత్తాధిపత్య ధోరణులు లేకుండా చేయడానికి మధ్యతరహా కర్మాగారాలు ఎక్కువగా నిర్మించటం ఉచితంగా ఉండగలదని ప్రణాళికా సంఘం సూచించింది.

ఇటీవల కనిపెట్టబడిన కొన్ని సాంకేతిక విద్యలను తాతా సంస్థవారు తలపెట్టిన ఎరువుల కర్మాగార నిర్మాణంలో వినియోగించడంద్వారా ఇంతకు పరకూ ఖర్చు చేయబడుతున్నట్లుగా ఇంత పరిమాణం ఖర్చు అవుతుందని ప్రణాళికా సంఘం పేర్కొన్నది. గుజరాత్‌లో కర్మాగారం స్థాపన విషయంలోకూడా ప్రణాళికా సంఘం అనుమతి వ్యక్తంచేస్తూ, "ప్రాంతీయ అసమానత" తొలగింపు సమానత తీసుకురావాలనే సూత్రానికి గుజరాత్‌లో నిర్మిస్తే భంగం కల్గుతుందని పేర్కొన్నది. గుజరాత్‌లో ఇప్పటికే సెమ్టో రసాయనాల కర్మాగారాలు బాగా ఉన్నాయనీ, కాండ్లాలో సహకారరంగంలో భారి ఎరువుల కర్మాగారం కూడా మంజూరు చేయబడిందనీ ప్రణాళికా సంఘం పేర్కొన్నది.

వివిధ రంగాలలో భారత్ ఆస్ట్రేలియాల సహకారం

ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హర్షం

సిడ్నీ, మే 26: వ్యవసాయం, పరిశ్రమలు వాణిజ్యం, శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానం వంటి వివిధరంగాలలో భారత్—ఆస్ట్రేలియాల సహకారం పెంపొందడం హర్షదాయకమని, భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఆస్ట్రేలియాలో తమ పర్యటనాంతాన రేడియోలో ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి తమ 15 దినముల ప్రసంగంలో భారత్ అతను, ఆతనాల రగర నుంచి ఆస్ట్రేలియా, ఇతర ఆసియన్ దేశాలలో తమ సంబంధాలపరకు ప్రస్తావించారు. భారత్ ఇంకా తన అవ్యాల సాధనకు తీవ్ర కృషి చేయవలసి ఉన్నదని, అయితే భారత్ ప్రజలు కృతనిశ్చయులై ఉన్నారని, తమ లక్ష్యాలను సాధించేదాకా పాటు పరిశ్రమించగలమని ఆమె తెలియజేశారు.

భారత్, ఆస్ట్రేలియా సంబంధాలు, వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం, శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానంవంటి వివిధ రంగాలలో సహకారం పెంపొందడం హర్షదాయకమని ఆమె చెప్పారు.

సంయుక్తంగా పరిశ్రమల స్థాపనలు మన అనుభవాలు, విజ్ఞానాన్ని సమీకరించడానికి, మన వాణిజ్యాభివృద్ధి విస్తరణకు అవకాశాలు కలవని ఆమె తెలిపారు. భారత్ గత కొద్ది సంవత్సరాలలో ఆసియా, ఆఫ్రికాలోని పరిధ దేశాలలో 402 స్థానాలు సంయుక్త పరిశ్రమలు చేపట్టేందని తెలియజేశారు.

శ్రీమతి గాంధి ఇంకా ఇలా అన్నారు: "పేదరికం అనే సదరం చాలా తప్పుగా అర్థం చేసుకోబడుతుంది. దారిద్ర్యంలో బాధపడే ప్రజలు అసమానతలు తొలగించుకోవడం, ఉత్పత్తి చేసిన అవకాశాలనేగాక సమాజం అందేలాచేయడమే ముఖ్యం. దీన్ని సాధించడానికి సోషలిజం, సెమ్టు సిద్ధాంతాలు చేస్తున్నవని తెలియజేశారు. సెమ్టు సిద్ధాంతాలు చేస్తున్నవని తెలియజేశారు. అందువల్ల అభివృద్ధిని మార్కెట్ శక్తుల చేతులో వదిలి వేయడాలు. కాగా పేద సెమ్టు జనులు పెట్టిన దారి ప్రణాళికలు పద్ధతులకు సాధ్యంకాదు మాదా. అందువల్ల ప్రభుత్వం బాధ్యత అవసరం. మన ప్రజలకు పాలకులు, అర్థిక వ్యాయం చేయాల్సి అవ్యాన్ని మనం సాధించాలి"

మరిన సందర్భంలో కూడా మన ప్రధాని ఇదే లోపే రాశారు. ఏ సమస్యలూ అధికారం కాని, ఏ సమస్యలో సామర్థ్యకాని లేదు. దీని అర్థం మాకు సమస్యలు లేవనే కాదు. భారత్‌లోని అన్ని రకాల మేధో శక్తులను మేము ఉపయోగిస్తాము.

"అధిక సంఖ్యాకులు హిందూమతస్థులే అయినా భారత్‌లో అరు కోట్లమంది ముస్లింలు, 120 లక్షల మంది క్రైస్తవులు, కోటి మంది సిక్కులు, ఇంకా యూదులు, జరథుస్త్రులు, తదితరులు ఉన్నారు. అన్ని మతాలవారు సహజం, సమాదరణ, అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఇప్పుడు మా సమస్యల్లో, సుస్థిరతకు ఇది మరింత అవసరము."

ఆగ్నేయాసియా ప్రాంతపు వాణిజ్య ఒప్పందం: కొల్ సూచన

శ్రీమతి గాంధి ఇక్కడినుంచి న్యూజిలాండ్ బయలుదేరి వెళ్లడానికి ముందు భారత విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ టి.ఎన్. కౌల్ నేటిరాత్రి ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆగ్నేయాసియా ప్రాంతానికి వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం కలదని చెప్పారు. అయితే మొదట ద్వైపాక్షిక సహకారం ముఖ్యమని ఆయన అన్నారు.

బడుగుదేశాల అర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఒక్కటే అంతరంగిక విప్లవాలకు ప్రమాదానికి తగిన సమాధానమని భారత్ విశ్వసిస్తున్నదని ఆయన చెప్పారు.

అయితే ఈ వారములో కాన్‌బెర్రాలో ఆస్ట్రేలియా ప్రధాని జాన్ గార్టన్‌తో శ్రీమతి ఇందిరాగాంధి జరిపిన చర్చలు స్నేహపూర్వకంగా ఫలించేదని ఇక్కడ అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

భారత్ వాణిజ్య, పరిశ్రమలమంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ బి.డి. జయాల్ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ భారత్ ఆస్ట్రేలియా వాణిజ్యం విషయంలో, స్వస్థ పైన నిర్ణయం తెలుపవలసిదిగా ఆస్ట్రేలియా ప్రభుత్వమును భారత్ కోరినదని చెప్పారు. ఇరువైపు సమస్యలను గురించి మరింత సానుభూతితో పరిశీలించవలసిందిగా ఆయన ఆస్ట్రేలియాను కోరారు.

భారత్ ఒకనాటి పారిశ్రామిక దేశంగా జపాన్‌తో పోటీ పడగలదా? అని ప్రశ్నించగా, తమ మిత్రులకుబల్వారా పెద్ద పారిశ్రామిక దేశంగా రూపొందే శక్తి భారతకు కలదని ఆయన సమాధానపరచారు.

శ్రీమతి గాంధి యాత్రలో ప్రధాన సలహాదారుతైన ఈ అభ్యర్థులు సమాజాలు పత్రికావారే ఇరువురితో మాట్లాడడం ఆస్ట్రేలియా యందు సరికత వాణిజ్యావకాశాలు కల్పించ గలదని అభ్యర్థనను గురించి పేర్కొనగలరని ప్రయత్నంగా అభ్యర్థించారు వారు.

1966-67 లో భారతలో వాణిజ్యం పట్ల ఆస్ట్రేలియాకు 163 లక్షల రూపాయలు లభించింది. భారత్, ఆస్ట్రేలియా వాణిజ్యం తులనాత్మకంగా ఉండే దేశాలు చేరుకోవాలని భారత్ ఆసక్తిపడడం లేదని కాని కొంత మార్పు జరగాలని పాటిస్తున్నదని శ్రీ జయాల్ అన్నారు. దేశంలో తగినంత మార్కెట్ ఉన్న ప్రస్తుత పరిస్థితిలో ఎగుమతులు చేయడానికి భారతీయ పారిశ్రామికులు భయపడుతున్నారని ఆయన అన్నారు.

చైనాచే జయప్రదంగా మధ్యతరగతి రాకెట్ల నిర్మాణం

న్యూఢిల్లీ, మే 27: మధ్య తరగతి రాకెట్ల నిర్మాణంలో చైనా అప్పుడే పరిపూర్ణతను సాధించింది. అమెరికా సోవియట్‌కు చెందిన అణుశక్తి సంఘం ఎదురు గల సుదీర్ఘ శీతాకాలంలో యిప్పుడిక సాధ్యపరచిన బల్లిస్టిక్ అంశం నిస్సందేహపుతున్నది.

"అణుశక్తి విషయంలో భారత్ యిదాంయం" అన్న పేరులో యిటీవల ప్రచురితమైన గ్రంథంలో అమెరికా సోవియట్ అణు సంఘం నివేదికలోని కొన్ని భాగాలను ప్రచురించారు.

ఆ నివేదికలో యీ క్రింది అంశాలు ఉన్నాయి:—సుదూర లక్ష్యాలను కొట్టగల రాకెట్లు గల దీర్ఘాంతర క్షిపణులు తయారు చేయడంలో మొదట చైనీయులు ఎవరికీ కనబడకుండా ఇంత పరకూ చైనీయులు రాకెట్ నిర్మాణ కార్యక్రమం యిటీవలే ప్రారంభించినట్లు గల అభిప్రాయాలు తప్పు. రాకెట్ల నిర్మాణానికై చైనీయులు 10 సంవత్సరాల క్రితమే ప్రయత్నాలు ప్రారంభించారు.

చైనా, రష్యాలు సన్నిహితంగా ఉన్నకాలంలో 1959 మే 18న ప్రాన్స్ ఒకవ్యాసంప్రాన్స్ స్వంతంగా ఉపగ్రహాలు ప్రయోగించటానికై చైనా వారు రష్యా వారి సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశీలిస్తున్నారు అని పేర్కొన్నారు.

1959లో చైనాకు అనేక రాకెట్లు రష్యా సరఫరా చేసిందని అప్పటి రష్యాధాని శ్రీ క్రుశ్చేవ్ అమెరికా ప్రతినిధి శ్రీ ఆవరెల్ హారిమన్‌తో చెప్పినట్లు 1961 జూలై 13న లైన్ పత్రిక ప్రచురించింది. ఆ తరువాత చైనా రాకెట్ల విషయమై పరిశోధనలు చేస్తున్నట్లు చైనా నుండి పరిశీలకులు వచ్చిన పరు కూడా చెప్పారు.

సెంగ్‌లో (1) ఫ్రాన్స్ (2)లను నిర్మించి చేయబడిన అణుశక్తి సంస్థలో 2000 మందికి పైగా విద్యార్థులు రాకెట్ తయారీ రంగంలో శిక్షణ పొందారు. ఈ రంగంలో అనుభవమున్న మాజీమంత్రిని నియమించినట్లు దుటూనికి దృష్ట్యాంతంగా 1963లో చైనా పరోనాటికి ఇంజనీరింగ్ సంస్థను ఏర్పాటు చేశారు.

చైనాలో రాకెట్ల అభివృద్ధి కార్యక్రమం సమ 59 సంవత్సరాల వయస్సు గల ప్రొఫెసర్ టియాన్ షెన్ అధ్యక్షతన సాగుతున్నారు. ఆయన ఇటీవలే అమెరికా రక్షణ శాఖ కార్యదర్శి మరియు మండలిలోని రాకెట్ విభాగానికి అధ్యక్షుడుగా పని చేశారు.

1966 అక్టోబరు 27న అణు రాకెట్‌ను పేల్చటంతో శ్రీ ఘనీస్, ఆయన ముగ్గురు సహచరుల ప్రతిభే కారణం.

—:o:—

భారత ప్రధానితో సంభాషణలు

న్యూజిలాండ్ ప్రధాని హోల్యోక్ ఆశాభావం

వెల్లింగ్‌టన్, మే 25: పై వారం భారత ప్రధాని ఇందిరాగాంధి న్యూజిలాండ్ పర్యటనకై వచ్చినప్పుడు, భారత్‌తో అధికాధిక సహకారానికి సంబంధించి సంభాషణలు జరపాలని ఎదురుచూస్తున్నామని న్యూజిలాండ్ ప్రధాని శ్రీ కీత్ హోల్యోక్ నేడిక్కడ పేర్కొన్నారు.

మమ్మల్ని ఆస్ట్రేలియాలోవున్న భారత ప్రధాని సోమవారం ఇక్కడికి రానున్నారు. రెండురోజుల న్యూజిలాండ్‌లో ఆమె పర్యటిస్తారు.

"భారతదేశంలోని న్యూజిలాండ్‌కు అధికమైన గౌరవభావం వున్నదని, రెండుదేశాల మధ్య ఇతోధిక సహకారానికిగల అవకాశాలగురించి శ్రీమతిగాంధితో చర్చలు జరపాలని అభిలషిస్తున్నామని శ్రీ హోల్యోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

"శ్రీమతిగాంధి అభిమానపాత్రమైన వ్యక్తిత్వగలవారని, గొప్ప నాయకత్వ అర్హతలు వున్నవారని మేమెరుగుదుము. ప్రస్తుత అంతర్జాతీయ సమస్యలపై భారతదేశ అభిప్రాయాలు ఆమె కడు నమ్మదగా సున్నిష్టంగా చేయగలరు" అని న్యూజిలాండ్ ప్రధాని అన్నారు.

శ్రీమతిగాంధి, న్యూజిలాండ్ ప్రతిపక్షం అయిన లేబర్‌పార్టీ నాయకుడు శ్రీ నార్మన్ కిర్క్‌తో కూడా సంభాషణలు జరుపుతారు. ప్రభుత్వవిందుకు హాజరుకావటం, వెల్లింగ్‌టన్ బొటానికల్ గార్డెన్‌లో పర్యటనాన్నారం ప్రధాని కార్యక్రమంలో వున్నాయి.

—:o:—

డెన్మార్క్ రాకుమారికి మగశిశువు జననం

కోపెన్‌హాగన్, మే 27: డెన్మార్క్ రాకుమారి మార్గరెట్‌కు నిన్నరాత్రి మగశిశువు జన్మించింది. ఈ శిశువు డేనిష్ సింహాసనానికి వారసుడవుతాడు.

—:o:—

ధాన్యం సేకరణ ధరలు

రాష్ట్రప్రభుత్వం ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 27: 1967 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ధాన్యం (ప్రొక్యూర్‌మెంట్ ధరలు) ఉత్తర్వులో ప్రభుత్వం రాష్ట్రంలోని అతి సన్న రకం, సన్న రకం, ముతక ధాన్యాల ప్రొక్యూర్‌మెంట్ ధరలు ప్రకటించింది. అదేవిధంగా 1967 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ బియ్యం (ప్రొక్యూర్‌మెంట్ ధరలు) ఉత్తర్వులో అతి సన్న రకం, సన్న రకం, ముతక రకం బియ్యం ప్రొక్యూర్‌మెంట్ ధరలుకూడా ప్రభుత్వం ప్రకటించింది. కాని ఆ ఉత్తర్వులో కొన్ని రకాలకు ధరలు ప్రకటించలేదు.

ఆ విధంగా తోడి ప్రొక్యూర్‌మెంట్ ధరలు ప్రకటించని రకాలకు ధరలను చదివి మరలా ప్రకటించడం జరుగుతున్నది. ఈ క్రింది రకాల ధాన్యం, బియ్యాలకు ప్రొక్యూర్‌మెంట్ ధరలు ప్రభుత్వము ఈ క్రింది విధంగా ప్రకటించింది.

పేర్లు	రకం	ధాన్యం ధర (క్వింటాల్)	బియ్యం ధర (క్వింటాల్)
అతి సన్న రకం—	జైపోజూన్—	రు. 70	రు. 109.31
సన్న రకం—	సిడికిడు సిప్పు లేక సిడికిడ సిప్పు, సుజలు, ముబారు, దుప్పి లోకులు మోడు, కరిలి పి పి ఎస్, గారి పోగలు	రు. 55	రు. 86.42
ముతక రకం—	బరమాసి, దిన వడ్లు, నల్ల హెచ్చులు, నన్నవడ్లు, కప్పరుకులు,ఎర్ర పట్టు	రు. 46	రు. 72.69

రాష్ట్ర ప్రణాళికలకు కేంద్ర సహాయం

రాష్ట్రాల చొరవకు విఘాతం కారాదని శ్రీ వైతల్ సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మే 26: ఫెడరల్‌రాజ్యాంగంలో ప్రణాళికకు సంబంధించిన కేంద్రానికీ రాష్ట్రాలకు మధ్య కొంత పరకు సమరూప పరిణతి జరగటం అవసరమైన సమస్యలకీ, మొత్తం ప్రణాళికను తయారు చేసుకోటంలో రాష్ట్రాల చొరవక

కాంగ్రెసుపార్టీ పటిష్ఠత పైనే దేశ సుస్థిరత, అభివృద్ధి

గన్నవరం ఎన్నికల సభలో ముఖ్యమంత్రి స్పష్టీకరణ: కాకానిని గెలిపించాలని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గన్నవరం మే 26: సుస్థిర ప్రభుత్వంలేనిదే దేశాభివృద్ధి సాధ్యంకాదు. మన దేశంలో రాజకీయాలు అనవసరంగా అన్ని రంగాలలో ప్రవేశించటం వల్ల దేశ ప్రగతి కుంటుపడుతుంది. అందువల్ల అనవసర రాజకీయాలకు చోటిస్తే ఆర్థిక అభివృద్ధి సాధించటానికి ప్రజలదృష్టి కేంద్రీకరించినట్లయితే దేశం అనతి కాలంలో విశేషంగా అభివృద్ధి సాధించగలదు. అందువల్ల పటిష్టంగా పరిపాలిస్తున్న కాంగ్రెసును ఇంకా పటిష్టం చేయటానికి ఈ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులనే గెలిపించవలసిందిగా ఈ రోజు రాత్రి ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన ప్రచార సభలో ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి పుస్తావించారు.

రాష్ట్రంలో గత ఎన్నికల తరువాత రెండు ఉప ఎన్నికలు నెల్లూరు, ఖమ్మం జిల్లాలలో జరిగాయని, ఆరోచోట్ల కాంగ్రెసు పోటీ లేకుండా నెగ్గిందని ఈ ఉప ఎన్నికలలో కూడా కాంగ్రెసు అభ్యర్థికి పోటీ పెట్టకుండా వుంటే బాగుండేది అన్నారు. అయినా పోటీ వుండటం కూడా కొంతమంచిదే. ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకుంటూ, కాంగ్రెసులోపాలు తెలుసుకొని సవరించుకోటానికి ఈఉపఎన్నిక అవకాశమిస్తుంది. ఎన్నికల్లో ప్రజల అభిప్రాయం ప్రకటిస్తుందే కాని ప్రభుత్వాన్ని అమలు చేయటానికి ఎన్నికల అనంతరం కార్యక్రమం చేపట్టి అభివృద్ధి సాధించాల్సివుంది అన్నారు. అటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సాధించటానికి గత 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగి, కార్యసాధనకు, పట్టుదలకు పెట్టిన పేరుగా, సేవా రంగంలో నిర్విరామ కృషి చేసే నిస్వార్థ ప్రజా సేవకుడని పేరుగాంచిన శ్రీ కాకాని వెంకటరత్నం ఎంతైనా తగిన వాడన్నారు ఆయన గెలుపు ఆంధ్రప్రదేశానికి, కాంగ్రెసు సంస్థకు, ప్రభుత్వానికి కూడా పేరు ప్రతిష్ఠలు అర్జిస్తాయని, అతివాద కమ్యూనిస్టుల ఎంతమెజారిటీతో వోడిపే, రాష్ట్రకాంగ్రెసుకు, రాష్ట్ర ప్రభుత్వానికి దేశంలో, కేంద్రప్రభుత్వంలో కూడా అంత గెలుపు వస్తుందని అందువల్ల శ్రీ కాకానికి అఖండ విజయం చేకూర్చవలసిందిగా నియోజకవర్గ వోటర్లకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

కార్యకర్తలకు ప్రోత్సాహం

అనేక రంగాలలో ప్రజాసేవ చేస్తున్న కార్యకర్తలకు ప్రోత్సాహం కలిగించకపోతే ప్రజాస్వామ్యమే దెబ్బతినే ప్రమాదం వుందని హెచ్చరించారు. ప్రజా సేవకులుగా, కార్యకర్తగా ప్రజల మధ్య సేవ చేస్తున్న శ్రీ కాకాని విజయం ద్వారా కాంగ్రెసు సంస్థకు, రాష్ట్ర వాయుకత్వానికి ప్రభుత్వానికి నూతన శక్తిని, ఉత్సాహాన్ని కలుగచేయవలసిందిగా ఆయన ప్రబోధించారు.

వెనుకబడ్డ వర్గాలు

సమాజంలోని అన్ని వర్గాలవారు అభివృద్ధి చెందినప్పుడే దేశం సర్వాంగసుందరంగా వుర్రోభివృద్ధిచెందగలదని, సమాజంలోని ఏ ఒక్క భాగం కుంటుపడినా, వెనుకబడినా సమాజాభివృద్ధి కుంటుపడుతుంది అన్నారు. అందువల్ల హరిజన, గిరిజన, ఇతర వెనుకబడ్డ వర్గాలవారు కాంగ్రెసుకు దూరంగా ఉండక కాంగ్రెసును అక్రమించుకొని తమదిగా చేసుకోవలసిందిగా విజ్ఞప్తిచేశారు. వెనుకబడ్డవర్గాల అభివృద్ధి ప్రభుత్వ ప్రత్యేక బాధ్యత అని అందువల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హరిజనుల ఇండ్ల స్థలాలకు 50 లక్షల రూపాయలు కేటాయించిందని, గృహనిర్మాణమునకు కూడా ఆర్థిక సహాయం చేస్తుందని వివరించారు.

మూడు ప్రణాళికల ప్రగతి

దేశ స్వాతంత్ర్యం అనంతరము దేశం అన్ని రంగాలలో చెప్పుకోతగ్గ ప్రగతి సాధించింది. కాని సాధించవలసింది ఇంకా ఎంతో ఉంది. వ్యవసాయరంగంలో ప్రతి ఏటా అయిదు లేక ఆరు శాతం అభివృద్ధి, పారిశ్రామికరంగంలో 15 శాతం అభివృద్ధి సాధించాలని ఇటీవల ఢిల్లీ సభలో నిర్ణయింపబడింది.

దేశాభివృద్ధికి అన్నిటికన్నా ముఖ్యమైనది వ్యవసాయం. అభివృద్ధి సాధించే ఏ దేశంలో నైనాసరే వ్యవసాయాభివృద్ధి లేనిదే పారిశ్రామిక అభివృద్ధి సాధ్యంకాదు. గత రెండు సంవత్సరాలలో వర్షాలు సరిగా లేక పంటలు లేక దేశసంపద ఎంతో నష్టమైంది. అందువల్ల అనేక పరిశ్రమలుకూడా మూసివేయవలసి వచ్చింది. అనేకమంది కార్మికులకు పనిలేకుండా పోయింది.

పారిశ్రామికంగా మనమెంతో అభివృద్ధి సాధించే దేశంలో మనం ఇప్పుడు తయారు చేయలేనిదేమీలేదు. అయినా 15 శాతందాకా ఇతర దేశాలనుంచి ఇంకా దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. మన ప్రధాని చెప్పినట్లు మరో 5 సంవత్సరాలలో మనం స్వయం సమృద్ధి సాధించుకోగలం. దేశంలో పెట్టుబడిని పెంచి ప్రజలలో ఉత్పత్తి శక్తిని పెంచినప్పుడే దేశసంపద పెరుగుతుంది. అందుకు ప్రజల శక్తినంతా సమీకరించి సంఘటిత పరచినప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుంది. ప్రజలందరు ఐక్యంగా కష్టపడి పనిచేయుంచి అభివృద్ధి సాధించలేమ అన్నారు. దేశ సంపద అంతా ప్రజలలో ఉత్పత్తిచేసే శక్తే అన్నారు.

సామ్యవాదం

సామ్యవాదం అంటున్నాం. దేశ సంపద పెరగంది సామ్యవాదమంటే అర్థమేమిటి? విశ్రాంతి తీసుకొని సాయంకాలం 4.30 గంటలకు బయలుదేరి తమ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు.

కమ్యూనిస్టుల పాదాలపడి ఎక్కడా కనిపించలేదు. ఈ లోపే అక్కడక్కడ వారి జాడలు కనిపించారు. ఉదయం ముస్తాబాద్‌నుండి ముఖ్యమంత్రి సూరంపల్లి వెళుతూండగా కమ్యూనిస్టు సైనిక వాలంటీర్లు వెండాలు ధరించి సూరంపల్లి నుండి తిరిగి వస్తున్నారు.

తిరిగొప్పల

సాయంత్రం విజయవాడ నుండి బయలుదేరి ముఖ్యమంత్రి తిరిగొప్పల గ్రామం సందర్శించారు. దారిలో మానికొండలో శ్రీ జి. వెంకటేశ్వరరావు ముఖ్యమంత్రి గౌరవార్థం తేనీటి విందు చేశారు. తిరిగొప్పల గ్రామంలో ముందు హరిజనవాడలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. హరిజనులు శ్రీ వోకినాల రత్నం ముఖ్యమంత్రికి పుష్పమాల సమర్పించి స్వాగతం యిచ్చారు. అనంతరం జరిగిన సభలో మునలు శ్రీ వల్లభనేని నాగయ్య, పీరమాలనేని సుబ్బారావు, తిరుమలశెట్టి కోటేశ్వరరావు, సుంకర రామకోటేశ్వరరావు మొదలగువారు అధండ స్వాగతం యిచ్చారు. పెద్ద సభ జరిగింది. తిరిగొప్పల గ్రామ ప్రజల స్వాగత పత్రం సమర్పించారు. సభకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ మందలి వెంకట కృష్ణారావు ప్రసంగించారు. ముఖ్యమంత్రి ప్రసంగించారు.

తెంపల్లి

తరువాత ముఖ్యమంత్రి బృందం తెంపల్లి గ్రామం దర్శించారు. అక్కడ ప్రజలు ఎంతో ఉత్సాహంతో స్వాగతం యిచ్చారు. సర్పించి శ్రీ నందూరి సీతాపతి స్వాగతం చెపుతూ యీ ఉప ఎన్నికకు తామూ అభ్యర్థిత్వం దాఖలు చేశామని, అయితే శ్రీ కాకాని రంగంలోకి రాగానే తాము ఉపసంహరించుకున్నామని వివరం చేసి తమగ్రామస్థులంతా శ్రీ కాకానికే వోటు చేయాలని నిశ్చయించుకున్నామని ప్రకటించారు.

సభకు జిల్లా బోర్డు అధ్యక్షులు శ్రీపిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. తెంపల్లి పంచాయితీ, తెంపల్లి బార్బి పక్రు గ్రామ ప్రజలు స్వాగత పత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ శ్రీ కాకాని పట్ల గౌరవంగా శ్రీ సీతాపతి తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నందుకు గ్రామ ప్రజలంతా కాంగ్రెసు అభ్యర్థికే వోటు చేయటానికి నిశ్చయించుకున్నందుకు వారిని అభినందించారు.

వీరవల్లి

తరువాత ముఖ్యమంత్రి బృందం వీరవల్లి గూడెంగ్రామం సందర్శించారు. ఇక్కడ కాంగ్రెసు, అతివాద కమ్యూనిస్టు పార్టీలు రెండే వున్నాయని ప్రతీతి. వారివోటు సీరికొగాని, వీరివోటు వారికిగాని పోదనికూడా ప్రతీతి. 1962, 57 సంవత్సరాల ఎన్నికలలో యిక్కడ కమ్యూనిస్టుకే పూర్తి మెజారిటీ. 1967లో కాంగ్రెసుకే మెజారిటీ. ఈ పర్యాయంకూడా కాంగ్రెసుకే మెజారిటీ లభించగలదని ఆశింపబడుతోంది. ప్రజలు అత్యంతోత్సాహంతో సుమారు మైలు దూరం డప్పుల వాయిద్యంతో స్వాగత మిచ్చి పూలేసింపు నిర్వహించారు. ఇక్కడ జరిగిన సభకు శాసన సభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి ప్రసంగించారు.

గన్నవరం

ఈనాటి చివరి సభ గన్నవరంలో. అది బ్రహ్మాండమైన సభ. రాత్రిపొద్దుపోయినా చాలామంది స్త్రీలు హాజరైనారు. ఇక్కడ సభకు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు దూర్జగడ్డ అంకినీడుప్రసాద్ (ఎం. పి.) మాగంటి అంకినీడు (ఎం. పి.) డా. టి. వి. ఎస్. చలపతిరావు (ఎం. ఎల్. ఎ.) నంబూరి శ్రీనివాసరావు (మాజీ ఎం. ఎల్. ఎ.) ప్రసంగించారు.

ముఖ్యమంత్రి గంభీరంగా ప్రసంగించారు. ఈనాటి ఎన్నికల ప్రచార సభలలో అభ్యర్థి కాకాని ఎక్కడా ప్రసంగించలేదు. ప్రజలు యిచ్చిన విజ్ఞప్తులకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, హరిజనుల ఇండ్లస్థలాల విషయమై పైన కోర్కెలను వెంటనే చేస్తామని సమాధానం చెప్పారు. చిన్న చిన్న ఆయకట్టు విషయాలలో కూడా కలెక్టరుతో సంప్రదించి సానుకూలం చేస్తామని వాగ్దానంచేశారు. పాటశాల విషయంలో జిల్లా పరిషత్ అధ్యక్షునిద్వారా సాధించుకోండి అని సలహా యిచ్చారు. ఇక రోడ్లు, మంచినీరు, విద్యుచ్ఛక్తి విషయంలో యీ కోరికల సంచి సంతా అభ్యర్థి శ్రీ కాకాని బుజాన వేయండి. శాసన సభ్యునిగా ఎన్నికైన అనంతరం ఆయనే ఆ కోర్కెల సాధనకు కృషి చేస్తాడు. ఆయన కార్యదక్షుడు, కార్యసాధకుడు కూడా అని స్పష్టం చేశారు.

గొల్లపూడి పంపింగ్ స్కీము విషయంలో 6 లక్షల రూపాయలు ఖర్చుచేసి ప్రభుత్వం పూరుకుంటుందా అని ప్రశ్నించి, తప్పక పూర్తి చేస్తాము అని హామీ యిచ్చారు.

ఈ నియోజక వర్గంలో శ్రీ కాకాని యిది సరళే జిల్లా బోర్డు అధ్యక్షులుగా చేసిన అభివృద్ధిచిహ్నాలు రోడ్లు, పాటశాలలు కనిపిస్తున్నాయి.

సారిస్, మే 26: ఫ్రెంచి అధ్యక్షుడు చార్లెస్‌డిగాల్ మొన్నరాత్రి చేసిన రేడియో ప్రసంగం పెద్ద "పేరుమని" ఇని విద్యార్థులపై పోలీసు పద్ధతి అణచివేత చర్యలకు కొత్త మార్గాలు చూపుతున్నదని ప్రఖ్యాత రచయితలజీన్‌పాల్‌సార్త్రే, పైరు మన్‌డిజెవాయిర్‌ల సంయుక్తాధ్యక్షతన ఫ్రెంచి రచయితల సంఘం నిన్న ఒక ప్రకటనలో నిరసనం వెలుబుచ్చింది.

భారత్‌నుంచి ఉక్కు ఎగుమతులు

ఈ సంవత్సరం రు. 80 కోట్లమేరకు పెరగవచ్చునని శ్రీ సేతీ సూచన

న్యూఢిల్లీ, మే 26: భారత్ ఉక్కు ఎగుమతులు యీ సంవత్సరం రు. 80 కోట్లు, లేక రు 80 కోట్లు మేరకు పెరగ గలవని కేంద్రప్రభుత్వం భావిస్తున్నదని కేంద్రఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ పి. సి. సేతీ నిన్న ఇక్కడ చెప్పారు.

భారతీయ నిజేత వాణిజ్య మండలి, అఖిల భారత ఉత్పత్తి దారుల సంస్థ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ సేతీ, కొన్ని రకాల ఉక్కు ఉత్పత్తులకు గిరాకీ తగ్గినందు వలన, మిగులత అవకాశాలను తెలుసుకొనేందుకు ప్రయత్నాలు జరుగుతున్నవని అన్నారు. గడచిన ఏడాది రు 30 కోట్ల మేరకు ఉక్కు మిగులుతులు జరిగాయని ఆయన తెలియచేశారు.

వాల్వ ప్రణాళికా కాలంలోను, ఆ తర్వాత ఉక్కు ఉత్పత్తుల గిరాకీ ఏ విధంగా ఉండేది అనే విషయం కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ, ప్రాయోగిక ఆర్థిక పరిశోధనా జాతీయ మండలి పరిశీలిస్తున్నదని శ్రీ సేతీ తెలియజేశారు.

ఒకే ప్రాంతంలో ఉక్కు కర్మాగారాలు వ్యాప్తి చెందరాదనే సాధారణ సూత్రంలోనుగేక రింద బడిందని, అయితే ఉక్కు కర్మాగారాల వికేంద్రీకరణ ఏ విధంగా జరపాలి, కొత్తవి ఎక్కడెక్కడ స్థాపించాలి అనే అంశాలు, దేశంలో అవసరాలను బట్టి, ఎగుమతుల అవకాశాలను బట్టి ఆలోచించవలసి ఉంటుందని ఆయన తెలియ జేశారు.

బొకారో కర్మాగారం పని క్రమంగా సాగి పోగలదని భావిస్తున్నామని ఈ కర్మాగారం ద్వారా 1971 నాటికి నష్టములు అంత గలవని అనుకుంటున్నామని ఆయన అన్నారు.

దక్షిణ కొరియాకు, రు 8.5 కోట్ల విలువైన రైలు వ్యాగనుల సన్నయికి ఆర్డర్లు నిర్వహించటంలో తొలిసారిగా 170 స్పెస్పీడ్ బోగీలను నిన్న బొంబాయి లేవు నుంచి ఒక ఓడలో పంపటం జరిగింది.

దాస్ వద్ద జరిగిన విభేదం అధ్యక్షతనూ శ్రీ సేతీ, అంతర్జాతీయ పోటీ నిబంధన 2100 వ్యాగనులను, విదేశాలకు యూరోలో 40 వ్యాగనులను భారత్ ఆర్డర్లను పంపే దిశ నిర్ణయించి తెలియ జేశారు. స్థానిక ప్రకారం ఆర్డర్లను నిర్వర్తించటం జరుగుతుందన్నారు.

భారత్ నిజేత చేసే సరుకు నాణ్యమైనది అని కూడా ఒప్పుకున్నారని ఆయన తెలియ జేశారు.

"అందుచే ఇవి ఎక్కువగా ఆర్డర్‌లు రాగలవని ఆశించే వీలున్నది." అని బొంబాయి లోని దక్షిణ కొరియా కాన్సల్ జనరల్ డాక్టర్ పూన్‌సాగ్ చోయికి ఆయన తెలియ జేశారు.

లాంఛనప్రాయంగా, మొదటి బోగీపై కొబ్బరికాయలు కొట్టే కార్యక్రమంలో శ్రీ సేతీ, శ్రీ పీతర్‌పై, ఎం. పీలలో పాటు ఆర్థర్ చోయూనూ పాల్గొన్నారు. మొదటి దఫాగా పంపించే బోగీలను తయారు చేసిన సంస్థ ముకుంద్ వరస్ అండ్ స్టీల్ వర్క్స్ లిమిటెడ్‌కు శ్రీ పీతర్ షా మేనేజింగ్ డైరెక్టరు.

భారతదేశం, ఇంజనీరింగ్ పరిశ్రమలో అద్భుతమైన అభివృద్ధి సాధించిందని సేతీ అన్నారు. ఇప్పటికే దక్షిణ కొరియా, భారత్‌ల చరిత్రాత్మక సంబంధాలు దృఢతరం అయి భారత్ నుంచి ఇతోధికంగా ఎగుమతులకు దారి తీయ గలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

దక్షిణ కొరియా ఆర్డరును రు 3 కోట్ల మేరకు ముకుంద్ సంస్థ నిర్వహిస్తున్నదనీ, మరో రెండు ఇంజనీరింగ్ విభాగాలూ, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం చక్రాలు, ఇనుములు ఉత్పత్తి చేయగలవనీ, అవి కూడా దక్షిణ కొరియా ఆర్డర్ నిమిత్తం ఎగుమతి చేయటం జరుగుతుందనీ శ్రీ షా తెలియ జేశారు.

—:o:—

కేరళ స్వతంత్రపార్టీ కార్యదర్శి రాజీనామా

గుజరాత్ రాష్ట్రపార్టీ వైఖరికి నిరసనగా

కాలికట్, మే 25: గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో పార్టీ అభ్యర్థినిఆ రాష్ట్రపార్టీ బలపరచరాదనుకు నిరసనగా పార్టీలోని అన్ని పదవులకు కేరళ స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. పి. జనార్దనా రాజీనామా యిచ్చారు. అయితే ఆయన పార్టీలో ప్రాథమిక సభ్యునిగా మాత్రం ఉంటారు.

రాష్ట్ర పార్టీ అధ్యక్షునికి ఆయన రాజీనామాలేఖ పంపుతూ, కేంద్ర పార్లమెంటరీ బోర్డు నుంచి జాతీయ కార్యవర్గం నుంచి శ్రీ మసానీ రాజీనామా ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు.

ఇజ్రేల్ సైనిక శిబిరంపై పాలస్తీనా విమోచనదళం దాడి

120 మంది మరణించడమో, గాయపడడమో జరిగినట్టు పాలస్తీనా విమోచనసంస్థ ప్రకటన

టీరూట్, మే 26—జరిన్‌కు తూర్పుగా వున్న ఇజ్—ఆల్—సజర్‌వద్ద ఇజ్రేలీ శిబిరంపై పాలస్తీనా సైన్యం నిన్న దాడి జరిపినట్టు 120 మంది ఇజ్రేలీ అధికారులు, సైనికులు మరణించడం కాని, గాయపడడం గాని జరిగిందని పాలస్తీనా విమోచన సంస్థ రాత్రి ఇక్కడ ప్రకటించింది.

పాలస్తీనా విమోచన సంస్థ, ఎల్‌ఫాత్ ఉద్యమం, ప్రజావిమోచన సైన్యం సంయుక్తంగా ఇజ్రేలీ శిబిరంపై దాడి జరపడం ఇదే ప్రథమమని ఈ ప్రకటన తెలిపింది.

పాలస్తీనియన్ సైనికులు ఇజ్రేలీ శిబిరం భవనాలపై రాకెట్లతో దాడి జరిపారని, ఆ తర్వాత బాంబులు, ఆటోమేటిక్ తుపాకుల ప్రయోగంతో శిబిర స్థావరాలపైపుచొచ్చుకుని వెళ్లారని పేర్కొన్నది. ఆ శిబిరంపక్క కల ఆయుధాగారం పూర్తిగా ధ్వంసమయినదని, షుకీర్ శిబిరంనుంచి పంపబడిన సహాయక సేనా సిబ్బంది కూడా ఎల్‌ఫాత్ అదళులతో పోరిపోయారని తెలిపింది.

ఇజ్ ఆల్‌ఫర్‌లో ఇజ్రేలీ సైనిక ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ పాలస్తీనియన్ల ప్రకటన "అభూత కల్పన" అని అన్నారు. ఈ సంఘటనలో ఎల్‌ఫాత్ పిద్రదోహులు ముగ్గురు హతులైనారని, పెక్కుమందిగాయపడ్డారని, ఇజ్రేలీ సైనికులొకరు మరణించాడని, మరొకడు గాయపడ్డాడని ఆయన చెప్పారు.

టాంకు గోడకూలి 5 గురి మరణం

రాయచూరులో దుర్ఘటన

రాయచూర్, మే 26—ఇక్కడ బజార్ కాలనీలో నూతనంగా నిర్మింపబడిన మున్సిపల్ స్టేరేజిటాంక్ ఈ మధ్యాహ్నం అకస్మాత్తుగా విరిగిపడిన కారణంగా ఐదుగురు వ్యక్తులు—నలుగురు బాలురు, ఒక గర్భిణీస్త్రీ—మరణించారు. ఆస్పత్రిలో చేర్చబడిన మరొక స్త్రీ పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

ఒక నూతన సమీపాన నిర్మించబడిన ఈ టాంకు దక్షిణపు వైపు గోడ విరిగి పడటంతో ముగ్గురు బాలురు, ఒక స్త్రీ అక్కడికక్కడే మరణించారు. మరొక బాలుడు ఆస్పత్రిలో చనిపోయాడు. వీరంతా టాంకు నకు అమర్చబడిన పంపుపక్క నీరు పట్టుకుంటున్నారు.

జెకోస్లవేకియాలో కొత్తపార్టీల చెల్లవు

జోయూంగ మంత్రిత్వశాఖ ప్రకటన

ప్రాగ్, మే 25: దేశంలో విజ్ఞానాధారిత రాజకీయ పార్టీ ఏర్పడితే అది పట్టుపరిధ్వంసమని తీర్మానించడం జరుగు తుందని జెకోస్లవేకియా జోయూంగ మంత్రిత్వశాఖ నేడు ఒక పెచ్చరికను జారీచేసింది.

కొత్తగా రాజకీయ పార్టీల ఏర్పాటుకు యీ మంత్రిత్వ శాఖకు పెట్టుకున్న అర్జీలన్నీ త్రోసివేయబడినాయి. కొత్తపార్టీల ఏర్పాటును అప్పుడు పట్టునిచ్చుమాలు అంగీకరించవు అని యీ మంత్రిత్వశాఖ ఒక అధికార ప్రకటన రీ చేసింది.

న్యూజిలాండ్‌లో భారతప్రదాని కార్యక్రమం

వెల్లింగ్టన్, మే 26: భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి న్యూజిలాండ్ పర్యటనలో న్యూజిలాండ్ ప్రధాన మంత్రి శ్రీ హోల్యోకి, ఆయన మంత్రివర్గ సభ్యులతో చర్చలు జరపడం ప్రధానాంశం.

శ్రీమతి గాంధి శ్రీ హోల్యోకితో భారత్, న్యూజిలాండ్ వాణిజ్య విస్తరణ అవకాశాలను గురించి చర్చిస్తారు. న్యూజిలాండ్ ఇప్పటికే భారత్‌లో తయారైన గొట్టాలను కొనుగోలు చేస్తున్నది.

భారత ప్రధాని న్యూజిలాండ్ రావడం ఇదే ప్రథమం.

న్యూజిలాండ్‌లో శ్రీమతిగాంధి 38 గంటల పర్యటన స్థానిక కాలమానం ప్రకారం రేపు సాయంత్రం 5—40 గంటలకు ప్రారంభమవుతుంది. ఆమెకు వెల్లింగ్టన్ విమానాశ్రయం వద్ద న్యూజిలాండ్ ప్రధాని హోల్యోకి, గవర్నర్ జనరల్ సర్ ఆర్థర్ పారిట్‌లు స్వాగతం చెబుతారు. రాత్రి ఆమె సర్ ఆర్థర్ అతిథిగా ప్రభుత్వ భవనంలో గడుపుతారు.

మరునాడు (మంగళవారం) శ్రీమతి గాంధి భారత్ హై కమిషన్ కార్యాలయానికి వెళ్లి, హైకమిషనర్ శ్రీ ఎస్. ఎస్. చోప్రా, ఆయన సిబ్బందితో ఇష్టాగోష్ఠి సమావేశం జరుపుతారు.

ప్రధాని హోల్యోకితో చర్చల నిమిత్తం పార్లమెంటుకు వెళ్లడానికి ముందు శ్రీమతి గాంధి వెల్లింగ్టన్ సోషలిస్ట్ మేయర్ సర్ ఫ్రాంసిస్‌కిట్స్‌ను కలుసుకుంటారు.

సరిహద్దులలో కోరాడ ప్రదర్శన

జవానుల వినోదార్థం

సుట్‌హిల్స్, మే 25: న్యూనార్యకోరాడ సరిసింహారావు బృందం భారతప్రభుత్వ రక్షణ శాఖ ఆధ్వర్యాన భారత—చైనా సరిహద్దులలో సెక్టోమోహాన్‌లైన్ ప్రాంతంలోఉన్న భారత సీరుపాయులకు ప్రదర్శనలు యిస్తోందనికి వచ్చారు. ఇక్కడ 15వేల అడుగుల ఎత్తున గలసిలాల్‌గ్రామ్ సమీపంలోగల "అస్సాం, మణిపూర్ సీఫా" డివిజన్ జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ జనరల్ హోంకార్‌సింగ్ కలకట్ కోరాడ బృందంవారికి స్వాగతం చెప్పారు. సుమారు 5 వేల మంది జవానులుగల పెద్ద సభలో మేజర్ జనరల్ హోంకార్‌సింగ్ కలకట్ ప్రసంగించారు. కోరాడ నేపథ్యాలను కొనియాడారు. కోరాడ బృందం ప్రత్యేకంగా హిందీలో తయారు చేయబడిన కూచిపూడి యక్షగాన నృత్య ప్రత్యేక చరిత్ర ప్రదర్శించారు.

ప్రదర్శనానంతరం కోరాడ ప్రసంగించారు. మేజర్ జనరల్ హోంకార్‌సింగ్‌కలకట్ శ్రీ కోరాడను, బృందములోగల కళాకారులను పుష్పగుచ్ఛములతో సన్మానించారు. మేజర్ రణధీర్‌సింగ్ సందర్శన సమర్పణ చేశారు.

మూతపడిన జౌళి మిల్లులు

మద్రాసుప్రభుత్వం చేత దర్యాప్తు సంఘం

కోయంబత్తూరు, మే 26—మద్రాసు రాష్ట్రంలో మూసివేయబడిన 21 జౌళి మిల్లుల గురించి, వాటి పారిశ్రామిక అభివృద్ధి క్రమబద్ధీకరణ చట్టం క్రింద స్వాధీనం చేయటానికి రాష్ట్రంలో దర్యాప్తు, అధ్యయనానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేయగలదని నేడిక్కడ మద్రాసు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ ఎస్. మాదవన్ విలేకరులకు తెలియజేశారు.

పారిశ్రామిక అభివృద్ధి క్రమబద్ధీకరణ చట్టం ప్రకారం మూసివేయబడిన కుటుంబీ ఈ మిల్లు యజమానులందరినా అడిగి తెలుసుకోవలసిందిగా కేంద్రప్రభుత్వం ప్రభుత్వం కోరిందని ఆయన తెలియచేశారు.

తిరుచ్చిలో లాభాల మిల్లు యజమానులతో చర్చలు ఫలితంగా, అన్ని లేఆఫ్ యూనియన్‌లు రెండు కార్మిక సంఘములు సమ్మె సంకల్పం విరమించగలరని తమకు విశ్వాసం ఏర్పడిందని ఆయన చెప్పారు.

కార్మికులకు చెల్లించ రీత్యా చెల్లించవలసిన వాగ్దానాలను పాటించటంలో యాజమాన్య వర్గం విఫలం అయినట్టు బయపడి చేయడం నిర్లక్ష్య సందర్భంలో ప్రభుత్వం ఉచిత చర్య తైకొనగలదని లేఆఫ్ యూనియన్ నాయకులు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీ ఛర్యలుంటాయని ఆయన చెప్పారు.

దక్షిణ భారతంలో మూతబడిన 21 మిల్లుల గురించి దర్యాప్తు కమిటీ నియమించటం, ముఖ్యమంత్రి వాగ్దానం ఫలితంగా, నిన్న అర్ధరాత్రి పని నిలుపుదల సమ్మె ప్రారంభించిన టి. ఎస్. టి. యు. సి. కార్మికులు ఇవేళ ఉదయం 7 గంటలకు సమ్మె విరమించారు.

—:o:—

కేరళ వితండవాద కమ్యూనిస్ట్ పార్టీపై అతివాదుల విమర్శ

త్రివేండ్రం, మే 25: కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేరళలో అతివాద కమ్యూనిస్టు పార్టీ తలపెట్టిన ఆందోళనను భగ్నం చేయాలని యునైటెడ్ ఫ్రంట్‌లో భాగమైన సిపిఐ కమ్యూనిస్టు పార్టీ ప్రచారం చేస్తున్నారనీ, దీనివల్ల, కేంద్రంపై జరిపే పోరాటాన్ని భగ్నం చేయాలని చూస్తున్నారని స్పష్టం అవుతోందనీ అన్నారు.

కేంద్రం లోపాలను ఎత్తిచూపి, రాష్ట్ర మంత్రి వర్గంలోపాలను అతిశయోక్తులు చేస్తున్నారంటే, ప్రజల దృష్టిని ప్రధాన శత్రువు నుంచి వితండవాదులు మరలించడమే అన్నారు.

ప్రజల భావాలను గుర్తించలేని పార్టీ మరణించినట్లే అన్నారు. ఫ్రంట్ అభిప్రాయం తెలిసికోకుండానే, కేంద్రంపై పోరాటం జరపాలని అతివాద న్యూనిస్టు పార్టీ చేసిన నిర్ణయాన్ని శ్రీ బస సమర్థించారు.

ప్రజలు ఎదుర్కొంటున్న ఒక సమస్యపై అందోళన చేయాలని ఫ్రంట్‌లోని ఏ చిన్న పార్టీ నిర్ణయం తీసుకున్నప్పటికీ, దానిని తాము పార్టీపర గలమన్నారు.

తేయాకు ఎగుమతి కార్పొరేషన్

భారత్-సింహళాలచే త్వరలో ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 26: భారత సింహళ జేశాల రెంటికీ సమాన అశక్తి వుండే ఒక కార్పొరేషన్ గానీ లేక కంపెనీల బృందంగానీ త్వరలో ఏర్పాటు కాగలదు.

తేయాకుకు సరుకులుగల ఇతర దేశాలతో విదేశాలలో మార్కెట్ చేయటానికి, ఒకే విధమైన పద్ధతి అవలంబించాలని ఉభయ దేశాలు అంగీకరించిన ఫలితంగా ఇట్టి కార్పొరేషన్ ఏర్పాటు కాబోతున్నది. గత జనవరిలో కొలంబోలో ఉభయ దేశాల మధ్య సమావేశం జరిగినప్పుడు యీ ఒప్పందం కుదిరింది.

ఈ నెలాఖరులో ఇక్కడ సంప్రదింపులు జరిగే సమయంలో ఈ కార్పొరేషన్ ఏక రూపపు బృందం రూపొందుతుంది.

పన్నులూ దేశాల్లోనూ, సంస్థదేశాల్లోనూ ఎన్నికలు చేయబడిన అధికారులు మార్కెట్టులో యీ సంస్థ వ్యవహరిస్తుంది. కొలంబోలో జరిగిన ఈ బృందం నిర్ణయాలు ఇదే జరేలు, కొలంబోలోను, న్యూఢిల్లీలోను వెలువరించారు.

అట్టి కార్పొరేషన్, లేక కంపెనీ బృందం సమర్థవంతంగా పనిచేసేందుకు పిలుగా, భారత్, సింహళ ప్రభుత్వాలు తగిన ఆర్థిక వ్యయం సంబంధమైన సమర్థతను, సహాయాన్ని అందజేస్తాయి. అవసరం అయితే అందులో పాల్గొనటంకూడా జరుగుతుంది.

ఈ కార్పొరేషను లేక కంపెనీ బృందం తేయాకు బ్లెండింగ్, ప్యాకింగ్, వంటివి కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

మొదట బ్రిటన్‌లోను, ఉత్తర అమెరికా, స్కాండినేవియా, ఫ్రాన్స్, జర్మనీ కేంద్రాలు ప్రత్యేక మార్కెట్ సర్వే సంస్థలచే, ప్రమోషనల్ కార్యక్రమాలు నిర్వహణ వ్యవస్థను నెలకొల్పే చర్యలు సంబంధించి కరిశీలనలు చేయించటం ఆవశ్యకమని రెండుదేశాలు భావించినవి.

సర్వసాధారణ వ్యవస్థలను ఎన్నిక చేయటం, సరిహద్దు స్థానం ఉభయ దేశాల దౌత్య కార్యాలయాల పరిశీలనలు సమన్వయంతో నిర్వహించటం నిర్ణయించారు. నిష

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. జ్యేష్ఠ శు. పాడ్యమి మంగళవారం

1968 సం. మే 28 మంగళవారం. సంగ పాడ్యమి: సా. .22, రోహిణి: సా. 10.36, వర్జ్యం: సా. 4.51 మొదలు 6.38 వరకు.

1968 సం మే 29 బుధవారం. బుధ: విదియ: సా. 6.32, వ్యాగాత: సా. 1.22, వర్జ్యం: రా. 10.39 మొదలు 12.25 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియమును తన మనంబునకు నొడా
పొరులకు నవి సేయకునిది
సరాయణము సరవు ధర్మవథముల కెల్లన్.
మహాభారతం.

శ్రీ కీలకనామ సం. జ్యేష్ఠ శు. పాడ్యమి మంగళవారం

ధర్మ ప్రతిష్ఠాపనం

—:o:—

ఆంధ్ర ప్రదేశ్‌లో ధర్మ ప్రబోధం కోసం ఒక నూతన వ్యవస్థను స్థాపించబోతున్నారు. అది జూన్ మాసములో అంటే వచ్చే నెలలోనే ఏర్పడబోతున్నట్లు రాష్ట్ర దేవాదాయ మంత్రి శ్రీ రామలింగరాజు తెలియజేస్తున్నారు.

ఇట్లా రాష్ట్రంలో ధర్మ ప్రతిష్ఠాపనము అనే నూతన వ్యవస్థ ఏర్పడబోతున్నది. అయితే ధర్మంయొక్క లక్షణం ఏమిటి? ఏ ధర్మాన్ని ఎవరు ప్రచారం చేస్తారు? ఎట్లా చెస్తారు? అన్నటువంటి ప్రశ్నలు ఈ సందర్భంలో ఉదయించడం సహజం ఇటువంటి ప్రశ్నలకు కూడా మంత్రి శ్రీ రామలింగరాజుచెప్పినమాటలలోకొంతవరకు సమాధానం కన్పిస్తున్నది. పండితులచేత రాష్ట్రంలో ధర్మ ప్రబోధము జరిపించడానికి ధర్మ ప్రతిష్ఠాపనము నిబంధనలు రూపొందించటానికి జూన్ 5 వ తేదీన అధికారులతో తాము సమాలోచనలు చేయనున్నామని ఆయన అన్నారు. అంతేగాక వేదశాస్త్రంలో ధర్మ ప్రబోధనలో నిష్ణాతులైన పండితుల జాబితా ఒకటి తయారు చేయబడుతున్నదనికూడా ఆయన చెప్పారు. దీనినిబట్టి ఈ ధర్మ ప్రబోధం అంతా వేదాల ప్రకారం, శాస్త్రాల ప్రకారం జరుగుతుందని విశదం అవుతున్నది.

ఇది అంతా బాగానే ఉంది. కాని ఇప్పుడు ఒక ప్రశ్న వస్తున్నది. వేదధర్మాలలోనే ఎన్నో మార్పులు వచ్చాయి. సంస్థమీద అది ఒక్కటిగా ఉండేవన్నట్లు చెప్పబడుతున్నా, యుగయుగానికి ఆ ధర్మం భ్రష్టం అవుతూ, ఆ ధర్మాన్ని నమ్మి చెబుతున్నవారి ప్రకారం కలియుగంలో మరీ భ్రష్టం అయిపోయింది. కాబట్టే ధర్మంలో మార్పు లేదని అది ఎప్పుడూ ఒకే పద్ధతిలో ఉంటూ వస్తున్నదని అంటే చెల్లదు.

పైగా ఆ ధర్మం అనేమాటకు అర్థం ఏమిటి? ఇది ఒక పెద్ద ప్రశ్న. మరీ ఈ రోజుల్లో రాజ్యాంగం ప్రకారం ఒక ధర్మం చెప్పబడి, అందులో మతము తత్సంబంధమైనధర్మము ప్రభుత్వం సంబంధం పెట్టుకోరానిదిగాను, ఎవరికీ అపచారం చేయకూడదు అని చెప్పబడి ఉన్నది. మత స్వాతంత్ర్యం ఉన్నప్పుడు, ప్రభుత్వం ఆ స్వాతంత్ర్యం జోలికి పోరాదనే అర్థం అద్భుట ప్రతీతిని పొంది ఉంటున్నది. అటువంటి సందర్భంలో రాష్ట్రప్రభుత్వం అధికారులతో ఈ ధర్మ ప్రతిష్ఠాపనాన్ని గూర్చి మంతనాలు జరుపుతానని ఒక మంత్రి అంటూ ఉన్నందువల్ల అది రాజ్యాంగ సంబంధంగా ఎంతవరకు సబబో అంతా ఆలోచించుకోవలసి ఉంది.

దేశంలో ధర్మ ప్రచారం జరగరాదని ఆధ్యాత్మికి ధర్మం పునరుద్ధరింపబడరాదని ఎవ్వరూ అనరు. కాని ఆ ధర్మముఆధ్యాత్మికతగూడా కాలాన్నిబట్టినవి, ప్రజలను ముందుకు తీసుకు పోయేదిగా ఉండాలి. ఈ ధర్మప్రచారం కోసం దేశంలో అనేక పీఠాలు ఉన్నాయి. ఆ పీఠాలు ఏమిచేస్తున్నది అట్టే ముందికి తెలియదు. కొంతమంది చెబుతున్నదాన్ని బట్టి ఒకానొక మతశాఖలో పీఠాల పూర్వాపరత్వాలను గురించి తగాదాలు కూడా నడుస్తున్నట్లు వింటాము. ఇదికూడా ధర్మప్రచారంలో భాగం ఏమో తెలియదు.

ఇప్పుడు ఈ ధర్మ ప్రతిష్ఠాపనం అన్న పేరు లో మతం వాసన ఉండటం, ప్రచారానికే, ఆ మత ప్రచారానికే ధర్మప్రచారమన్న అర్థ ప్రీతికిల్లుతూ ఉండటం వల్ల ప్రభుత్వానికి ప్రతిబంధకాలుఏర్పడవచ్చు. ప్రభుత్వంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అన్నది ఉన్నది కదా అంటే, అద్భుట ఆదాయ వ్యయం సందర్భం చక్కగా నడిచేట్లు చూడటం కన్నా వేరు ప్రవక్తి ఉన్నట్లు చెప్పలేము. ప్రభుత్వం ప్రస్తుతం దేశంలో ఉన్న ఒక రకమైన ధర్మాన్ని ప్రచారం చెయ్యడానికి ప్రత్యేక వ్యవస్థను పెట్టడానికి పూనుకుంటే తిక్కిన ధర్మాల సంగతి ఏమిటి అన్న ప్రశ్న వస్తుంది.

మంత్రి శ్రీ రామలింగరాజు తమ ప్రకటనలో లిరువలిలో జరిగిన "పండిత సదస్సు" సంగతి ప్రస్తావించడం. వేద పండితుల జాబితా తయారు చెయ్యటం సంగతిని గురించి మాట్లాడుతుముబట్టి, ఆ సభలో నడిచిన సంగతి విశేషాలకు ఈ ధర్మ ప్రతిష్ఠాపనకు సంబంధం ఉన్నట్లు అనుమానించవలసి వస్తున్నది. తిరుపతిలో జరిగిన ఆ సభలో ఒక స్వాముల వారు వైదిక మతం పాడొత్తు ఈశ్వరు నిశ్వాసాలు అవతరించింది గనుక అది శాశ్వతమైనదని నిత్యమైనదని పరమేశ్వరుడు గూడా దీనికి మూలకర్తకాదని...ఇతర మతాలన్నీ మానవుడు పుట్టిన తర్వాత వచ్చినమతాలేనని చెప్పి ఉన్నారు కావచ్చు. మతలింగాని, ధర్మంగాని మానవుడికి ఉపయోగపడాలి అంటే, అవి మానవుడికన్నా దేవుడికన్నా కూడా ముందుపుట్టిన వైనమైనవి అంటే అర్థం కాని స్థితిలో పడి దురాధ్యాలు ఆచరణ దుర్విధ్యాలు అనుసరించగలవు. పైగా ఒక మతం లేక ధర్మం ప్రశస్తి చెప్పడం కోసం ఇతర మతాలు లేక ధర్మాలు నిందను చెయ్యడం ఉచితం కాదేమో అనిపిస్తుంది. ప్రస్తుతం ధర్మం లేక మతం ప్రచారం తరు ఇట్లా ఉన్నపుడు, ఈ ధర్మప్రతిష్ఠాపనం నెలకొల్పిన అనంతరం ఎట్లా ఉంటుందో అని ఎవరైనా భయపడవచ్చు.

ఇప్పటి దేశానికి లావలిసింది ఏమిటి? దేశంలో మూడికి 90 మంది దారిద్ర్యంతో బాధపడుతున్నారు. కడుపునిండా తిండి కష్టంగా ఉన్నది. సనాతన మైన ధర్మంప్రకారం ఆలోచించినా "శరీర మాద్యంఖలు ధర్మ సాధనం" అని తెలుస్తు ఉంది. ముందు ఆ శరీర సంరక్షణం సంగతి మాస్తే ధర్మసాధనం దానిఅంతటఅదే కుదిరిపోవస్తుంది. ఇచ్చట శరీరం సంగతి మర్చిపోయి ధర్మ ప్రతిష్ఠాపనంకోసం దిగితే, అది శీర్షాసనం వేసినట్లు ఉంటుంది. పైగా ధర్మంఅనేదాన్ని నిర్వచించడం, దాన్ని వివరించడం కిష్టంతో కూడిన పని. ధర్మంఅంటే, వర్ణాశ్రమ ధర్మం అనే అర్థం చెప్పేవాళ్లుఉన్నారు. ఆ ధర్మం ఈ కాలానికి ఎంతవరకు ఉపయోగపడుతుంది అన్నది ఉంది. మనస్సులను ఎక్కడో పాత పుస్తకాలలో బిగించి, తదితరం మాట లేక పోవడం సరికిరాదు. ఇవి అన్ని అట్లా ఉంచినా రాజ్యాంగం ప్రకారం నడవవలసి ఉన్న ప్రభుత్వాలు, తదితరమైన ధర్మాన్ని స్థాపించే భారాన్ని నెత్తికెత్తి వేసుకోవడం ఎంతవరకు సమంజసమన్నది ఇప్పుడు ప్రధానంగా ఆలోచించవలసి ఉంది.

గంగానదిపై ప్రాజెక్టులు

(1 వ పేజీ తరువాయి)

శ్రీ జాఫ్రీ చేసిన వాదనను ఖండించారు. గత 19 ఏళ్లలోనూ ఒక్క రోజున మాత్రం పరాకావద్ద గంగానది జలప్రవాహం 38 వేల క్యూసెక్కులు ఉన్నదనీ, ఎండాకాలంలో సగటున కనీసం 55 వేల నుంచి 75 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుందనీ శ్రీ మిత్రాని చెప్పారు.

గంగానది మొత్తం పొడవు 1350 మైళ్లు కాగా, పాకిస్తాన్‌లో ఈ నది 88 మైళ్లలో మాత్రం ప్రవహిస్తున్నదనీ, భారత దేశంలో ఇరవై కోట్ల నుంచి ప్రజలు—దేశ జనాభాలో 40 శాతం—గంగానది వల్ల జీవిస్తున్నారనీ శ్రీ మిత్రాని చెప్పారు,

అయితే యీ వాదనను శ్రీ జాఫ్రీ నిరాకరిస్తూ, నేపాల్‌నుంచి వచ్చే ఉపనదులద్వారా, గంగానదిలో మూడోవంతునుంచి నగం మేరకు నీరుచేరుతోందన్నారు.

శ్రీ జాఫ్రీ ప్రకటన సరికాదని శ్రీ మిత్రాని నిరసిస్తూ, నేపాల్‌నుంచి గంగానదిలో చేరే నీరు చాలా స్వల్పంమాత్రమే అన్నారు. భారత, నేపాల్ దేశాలమధ్య సహకారాన్ని ప్రస్తావించి, యిందుకు గండక్, కోసీ ప్రాజెక్టులను ఉదాహరణగా పేర్కొన్నారు.

పరాకా బరాజి నిర్మాణంవల్ల తూర్పు పాకిస్తాన్‌కు ఎలాంటి నష్టమూ సంభవించదన్న భారతప్రభుత్వ హామీని శ్రీ మిత్రాని పునరుద్ఘాటించారు.

సందర్భంగా శ్రీ మిత్రాని మరో విషయాన్ని కూడా వెల్లడించారు. 1947 లో బెంగాల్ విభజన సమయంలో, ముస్లింలు అధికంగా గల మూర్షిదాబాద్‌జిల్లాను భారతదేశానికి, దీనికి సరిహద్దుగా హిందువులు అధికంగా గల జెస్సోర్‌జిల్లాను పాకిస్తాన్‌కు యివ్వడానికి కారణం పరాకా బరాజిని భారతదేశం నిర్మించుకొనే వీలు కలుగచేయడమే అని ఆయన చెప్పారు.

గంగానదీ జలాలపై పాకిస్తాన్ అవసరాలు ఏమేమీ పెరుగుతున్నాయంటూ శ్రీ మిత్రాని ఇలా చెప్పారు: "పాకిస్తాన్ 1960 లో 2500 క్యూసెక్కుల నీటిని కోరారు, 1961 లో అది 18 వేలకు పెరిగింది. 1961 లో జరిగిన మూడవ సమావేశంలో యీ సంఖ్య 29 వేల క్యూసెక్కులయింది. 1961 డిశంబర్‌లో జరిగిన నాల్గవ సమావేశంలో యీ సంఖ్య 32 వేలకు పెరిగింది. ఇప్పుడు వీరు 49 వేల క్యూసెక్కుల నీరు కావాలంటున్నారు. ఈ విధంగా ఏడేళ్ల కాలంలో పాకిస్తాన్‌కోర్కె 14 రెట్లు పెరిగింది."

—:o:—

ఢిల్లీ స్టేడియంలో పోలీసుల లాఠీఛార్జి

న్యూఢిల్లీ, మే 27: ఢిల్లీ స్టేడియంలో నిన్నరాత్రి జరిగిన కుస్తీ పోటీలను చూడటానికివచ్చి లదుపుతప్పిపోయిన ప్రజలపై పోలీసులు లాఠీచార్జీ చేసి, బాష్పవాయువు ప్రయోగించగా సుమారు 50 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో స్త్రీలు, పిల్లలు కూడా వున్నారు.

వేలాది మంది బయట నుండి గేట్లను చేదించుకొని లోపలికి వచ్చినపుడు త్రొక్కిసలాట జరిగింది. స్టేడియంలోని సీట్లకు మించి ఎక్కువగా టికెట్లను అమ్మారట.

ప్రేక్షకులను నడ్డుబాటు చేయాలని పోలీసులు ప్రయత్నించగా వారిపై రాళ్ళు పడ్డాయి. పరిస్థితి చెయిదాటి పోతున్నట్లు పోలీసులు గ్రహించి మొదట బాష్పవాయువు ప్రయోగించి, ఆ తరువాత లాఠీచార్జి చేశారు.

—:o:—

శ్రీ నిజలింగప్ప

న్యూఢిల్లీ, మే 27: కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఇవాళ మధ్యాహ్నం విమానంలో ఇక్కడి నుంచి బెంగుళూరు వెళ్ళారు.

గన్నవరం ఉప ఎన్నిక పోటీతీరు —ఒక సమీక్ష

జూన్ 2వ ఉప ఎన్నిక జరుగనున్న గన్నవరం (కృష్ణాజిల్లా) నియోజకవర్గ గత చరిత్రనుబట్టి స్థానబలం కమ్యూనిస్టులది. కాని కమ్యూనిస్టులలో వచ్చిన అభిప్రాదభేదాలు (ఉగ్రవాద) మితవాద వేలికల్ల ఫలితంగా 1967 సాధారణ ఎన్నికలలో ఈ నియోజకవర్గాన్ని కాంగ్రెసుపార్టీ గెలుచుకున్నది. కాని అక్కడ ఎన్నికైన శ్రీ వెలిశోలు సీతారామయ్య అకాల మరణంవల్ల ఇప్పుడు ఉప ఎన్నిక జరుగుతూ ఉంది.

ఇది ఉపఎన్నిక కనుక మరో రెండ్రోజుల్లో పోలింగు జరుగబోతూవున్నా ఇంతవరకు అంతా చప్పగానే వుంది. ఒక్క కాంగ్రెసు అభ్యర్థి తరువు మాత్రమే కొంత ప్రచారం, హడావుడి, హంగామా, సంప్రదాయ పర్యటన కనిపిస్తోంది కాని మిగతా అభ్యర్థులవైపు చడీచప్పుడు ఏమీ కనిపించటంలేదు. సభలు జరుగుతున్నట్లుగా లేదు. మైకు మోతలు వినిపించటం లేదు. చివరకు జెండా ప్రతిష్ఠాపనలు కూడా కనిపించటంలేదు.

ఏ పార్టీ అభ్యర్థిని గెలిపిద్దాము అనే దాని కన్నా ఎవర్ని గెలిపిస్తే, నెనుకపడివున్న నియోజకవర్గ గ్రామాలు అభివృద్ధిపొంది, గ్రామ ప్రజలకు సౌకర్యాలు సమకూరి, ఈ నియోజక వర్గానికి తద్వారా ఈ జిల్లాకు భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాలలో పేరు ప్రతిష్ఠలు, ప్రముఖ స్థానమూ అభించగలదో అన్న విషయంలోనే వోటర్లు ఎక్కువ ఆసక్తి ప్రదర్శిస్తోన్నట్లు కనిపిస్తోంది.

గత ఉయ్యూరు ఎన్నికలో కొందరు కాంగ్రెసు వాదులే కాంగ్రెసు అభ్యర్థిని వోడించారు అని చెప్పబడింది. కాని ప్రస్తుత గన్నవరం ఉప ఎన్నికలో కమ్యూనిస్టులతో కొందరు కాంగ్రెసు నిజజయానికి దోహదం చేసు న్నారని చెప్పబడుతోంది.

నియోజకవర్గ స్వరూప స్వభావాలు

గన్నవరం నియోజక వర్గంలో 66 గ్రామాలు. సుమారు 70 వేల వోటర్లు. గన్నవరం పంచాయితి సమితికి అభివృద్ధికర సమితిగా ప్రభుత్వ బహుమతి వచ్చినా నియోజక వర్గంలో చాలాభాగం వెనకబడిన ప్రాంతం. 66 గ్రామాలలోను 30 గ్రామాలకే విద్యుచ్ఛక్తి వుంది. విజయవాడ—ఏలూరు రోడ్డు పైన గ్రామాలకు తప్ప ఇతర గ్రామాలకు రాక పోకలకు రోడ్లు బొత్తిగా బాగాలేవు వర్షాకాలంలో రాకపోకలకు చాలా ఇబ్బంది. కొన్ని గ్రామాలకు పోవాలంటే 'అపాదిత్యో బ్రహ్మే' అని ఎంతో చుట్టు తిరిగి పోవాల్సి వస్తుంది. బస్సు రూట్లులేవు. కొన్ని గ్రామాలకు మంచి నీటిది పెద్ద సమస్య. చెరువులు ఎండిపోవటం, బావులు లేకపోవటం, ఎక్కడికో మూడు నాలుగు మైళ్లు వెళ్లి మంచి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి. ఈ లాలాకాసు డెల్టా ప్రాంతంగా పరిగణిస్తున్నా ఈ నియోజక వర్గ గ్రామాలు అనేకం మెరక భూములు. చిట్టచివరిలో వున్న గ్రామాలు కావటం వల్ల కాలవనీరు వారికి అందకపోవటం, నర్సాధారం మీదనే ఎక్కువగా ఆధారపడవలసి వస్తోంది. వర్షాలు సరిగా కురియక అతి వృష్టి, అనావృష్టి బాధలకు లోనౌతున్నారు. అంతేకాక బుడమేరు ప్రవహించే ప్రాంతంలో వున్నందువల్ల బుడమేరు ముంపుకు, ముసుగు కాలువల ముప్పుకు గురి అవుతున్నారు.

ఈ నియోజక వర్గంలో అతి పెద్ద గ్రామాలు మూడు. గన్నవరం, తేలప్రోలు, కానుమోలు. గన్నవరంలో సుమారు 4 వేల వోట్లు, తేలప్రోలులో సుమారు 5 వేల వోట్లు, కానుమోలులో సుమారు 3 వేల వోట్లు వున్నాయి.

గత సాధారణ ఎన్నికల ముందు ఈ నియోజకవర్గం అన్ని ఎన్నికలలోను కమ్యూనిస్టు అభ్యర్థులనే గెలిపించి కమ్యూనిస్టుల ఎర్రకోటగా గణన కెక్కింది. ప్రభాత అతివాద కమ్యూనిస్టు నాయకుడు రామ్‌మేజ్ సుందరయ్య ఒకప్పుడు ఈ నియోజకవర్గ ప్రతినిధి. గత సాధారణ ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వెలిశోలు సీతారామయ్య సుమారు 4 వేల వోట్ల మెజారిటీతో తన ప్రత్యర్థి కమ్యూనిస్టు ప్రత్యర్థి శ్రీమతి మాచికొండ సూర్యావతిని వోడించారు.

ఈ నియోజకవర్గంలో 1967 జనరల్ ఎన్నికలలో పెద్దగా మెజారిటీ వచ్చిన గ్రామాలు: సుర్వ, గొల్లపల్లి, నిమ్మకూరు, పీరవల్లి, కానుమోలు, కానులపాడు, కొండపావులూరు, కుందావారి కండ్రిక, గన్నవరం, పురుషోత్తమపట్నం, పెద అవుటుపల్లి, ఉంగుటూరు, నాగిరెడ్డిపాడు, తెంపల్లి మొదలగు 14 గ్రామాలు.

కొద్దిపాటి మెజారిటి వచ్చిన గ్రామాలు: బండారుగూడెం, తేలప్రోలు, బాపుబలేంద్ర గూడెం, ఆత్కూరు, పొట్టిపాడు, మంతెన రేపల్లి, లంకపల్లి మొదలగు 8 గ్రామాలు.

కమ్యూనిస్టు అభ్యర్థికి పెద్ద మెజారిటీ సాధించిన గ్రామాలు: నూరంపల్లి, సీతారాంపురం, అరుగోలను, వోగిరాల, బుద్ధవరం, సావరగూడెం, తరిగొప్పుల, పెద్దపాడు మొదలగు 8 గ్రామాలు. కొద్దిపాటి మెజారిటి వచ్చిన గ్రామాలు: పీరవదేవి గూడెం, తిప్పనగుంట, పెదురు పావులూరు, బల్లూపురం, చిరివాడ, అమిదాలపల్లి మొదలగు 6 గ్రామాలు.

ఈ ఉప ఎన్నికకు జూన్ 2 వ తేదీ పోలింగు జరుగుతోంది.

అభ్యర్థులు

ఈ ఉప ఎన్నికలో పోటీచేయడానికి నలుగురు అభ్యర్థులు ఉన్నారు. ఈ నియోజకవర్గానికి పోటీ చేస్తున్న అభ్యర్థులలో అధికారిక వరిగణన పొందిన నలుగురు అభ్యర్థులలో ఒకరు స్వతంత్ర అభ్యర్థి శ్రీ కడియాల మధుసూధనరావు ఉపసంహరించుకున్నట్లు ప్రకటించినా ఆ అభ్యర్థి నామకపోటీలో స్థిరపడ్డారు. అందువల్ల ఆయన పేరుకూడా ఎన్నో కొన్ని వోట్లు ఆ పెట్టెలో పడటంతథ్యం అని అందరు అంగీకరిస్తున్నారు. ఇకపోతే ఇప్పుడు రంగంలో వున్నది ముగ్గురు. అందులో ఒకరు ఇండిపెండెంట్ అభ్యర్థి అయినా మితవాద కమ్యూనిస్టు అని చెప్పబడుతున్నారు. శ్రీ శివరామయ్య అభ్యర్థిత్వానికి తమ పార్టీకి ఏమి సంబంధం లేదని ఇటీవలనే రాష్ట్ర మితవాద కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. పైపెచ్చు ఆయనమీద క్రమశిక్షణ చర్య కూడా తీసుకున్నట్లు చెప్పబడుతోంది. అయినా ఆయన ఉపసంహరించుకోలేదు. ప్రచారంలో ఆయన అభ్యర్థిత్వాన్ని జిల్లా స్థాయిలో పార్టీ కార్యకర్తలు ప్రోత్సహించి బలపరచినట్లు చెప్పబడుతోంది. ఉపసంహరణకు ఇక కొద్ది గంటలు మాత్రమే వున్నదనగా రాష్ట్ర పార్టీవారు తమను బలపరచటంలేదని తెలియచ్చిందని, అందువల్ల ఆయన నూజివీడు పోయి ఉపసంహరించుకునేందుకు కూడా అవకాశం లేకపోయిందని

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

ఈ అభ్యర్థి అభిమానులు కొందరు చెప్పుతున్నారు.

అది కాక ఈ అభ్యర్థిది అతివాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ శ్రీమన్నారాయణది ఒకే గ్రామం. ఆత్కూరు. వీరిద్దరికీ ఒకరికొకరికి గిట్టదని, అందువల్ల పట్టుదలకోసం ఈ అభ్యర్థి రంగంలో వున్నట్లు కూడా చెప్పబడుతోంది. కొందరు కాంగ్రెసువారి మద్దతు మీద ఈ అభ్యర్థి పోటీ చేస్తున్నాడని అతివాద కమ్యూనిస్టు పార్టీవారు కొందరు ఆరోపిస్తున్నారు.

నిగరా యిద్దరు అభ్యర్థులలో అతివాద కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి శ్రీమన్నారాయణ. అతిరథులు మహారథులు లాగా కమ్యూనిస్టులలోని మితవాది, అతివాది, ఉగ్రవాద కమ్యూనిస్టులలో ఈఅభ్యర్థి చివరికోవకు చెందినవాడని చెప్పబడుతోంది. పార్టీలోనే ఈ అభ్యర్థి ఎట్లా అంతగా అభిమానం వున్నట్లు కనిపించదు. వ్యక్తిగతంగా ఈనంటే చాలామంది పార్టీకార్యకర్తలుమగిట్టరు అనిచెప్పబడుతోంది. ఇక చివరకు మిగిలింది శ్రీ కాకాని వెంకటరత్నం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ అధ్యక్షులు. గత సాధారణఎన్నికలలోనే ఉయ్యూరు నియోజకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసి కొద్ది వోట్ల తేడాలో వోడిపోయారు. ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘ 11 వ స్థానానికి జరిగిన చారిత్రాత్మక ఎన్నికలో విజయం సాధించి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి కుడిభుజం అని పేరు ప్రఖ్యాతులు గడించుకున్న వ్యక్తి.

గోపవరపుగూడెం

ఇటీవల ఒక పెద్దిన్ సందర్భంలో చరిత్రలో కని విని ఎరుగని అన్నప్రమాద దుస్సంఘటనకు గురి అయి అనేక మంది పెండ్లి పెద్దలను, ముత్తయిదువులను పొట్టనబెట్టుకున్న గోపవరపుగూడెం, ఈ నియోజకవర్గంలోనిదే. గ్రామం అంతా ఇంకా ఏడుపు పెడబొబ్బల మయంగా వుంది. అందువల్ల ఎన్నికల విషయం వారి దరికి ఇంకా రాలేదు. పరామర్శించటానికి అన్ని పార్టీలవారు వచ్చి పోతున్నారుగాని ఎన్నికల విషయం ప్రస్తావించటానికి ఇంకా ఎవరికి మనస్కరించటంలేదు. అయినా ఈ గ్రామం, చుట్టు ప్రక్కలవున్న పురుషోత్తమ పట్నం, చిక్కవరం, బాపులపేంద్రగూడెం, కొండపావులూరి గ్రామాలు కూడా కాంగ్రెసు గ్రామాలే అని చెప్పబడుతున్నాయి. గత సాధారణ ఎన్నికలలో గూడా ఈ గ్రామాలలో కాంగ్రెసు అభ్యర్థికే ఎక్కువ వోట్లు వచ్చినట్లు తెలుస్తోంది.

పెద్దిపాడు సంఘటన

గన్నవరం ఎన్నికలలో పంచాయితీ సమితి అధ్యక్షులు డాక్టర్ రాయుడు నైఖరి ఏమిటి అని ప్రతివారు అడుగుతున్నారు. ఆయన నైఖరి ఏమిటో ఇంతవరకు ఇదమిత్థంగా ఎవరికి తెలియనట్లు కనిపించదు. అతివాద కమ్యూనిస్టు అభ్యర్థి స్వస్థలం ప్రచారం చేయవలసిందిగా ఆయన్ను అనేక సంధి బలవంతం చేస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రముఖ అతివాద కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు సుందరయ్య, నాగిరెడ్డి ఈ నియోజక వర్గంలో 26 నుండి 29 వరకు పర్యటన చేయగలరని అందర్భంగా డాక్టర్ రాయుడు నైఖరి తెలుసుకుదామా అని అతివాద కమ్యూనిస్టు కార్యకర్తల ఆసక్తితో వున్నట్లు కనిపిస్తోంది.

"ఎన్నిక పోటీ ఎలా వుంది" అని అడిగిన ఆంధ్రపత్రిక ప్రతినిధికి సమాధానంగా "అప్పుడేమిముందర? ఇంకా నాలుగు రోజులు పోవాలి". "అయితే ఇక కొద్ది రోజులే కదా వున్నది" అని అడిగినదానికి "చివరి రెండు రోజులు చాలవా" అని ఒక ప్రముఖ అతివాద కమ్యూనిస్టు చెప్పిన సమాధానం ఆంతర్యం. చివరి రెండు రోజులలో డాక్టర్ రాయుడు రంగంలో దూకుతాడు అని అశ ఏమో అనిపిస్తోంది.

డాక్టర్ రాయుడు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అభ్యర్థికి ప్రచారం చేస్తున్న ఒకానొక ప్రముఖ ప్రతిపక్ష పార్టీ నాయకుడు ఒకరు ఇటీవల చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన ఇప్పటికీ ఆ పార్టీ అభ్యర్థి గెలుపుకు ఆశపడుతున్నారు. కాబట్టి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి గెలవకుండా, ఆయన కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి ఓడిపోవటం, ఈ ప్రతిపక్షాలవారు ఎలాగు ఓడిపోతారు కనుక ఆయన్ను ఆపక్షం వారు బలపరచటం చేస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రముఖ అతివాద కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు సుందరయ్య, నాగిరెడ్డి ఈ నియోజక వర్గంలో 26 నుండి 29 వరకు పర్యటన చేయగలరని అందర్భంగా డాక్టర్ రాయుడు నైఖరి తెలుసుకుదామా అని అతివాద కమ్యూనిస్టు కార్యకర్తల ఆసక్తితో వున్నట్లు కనిపిస్తోంది.

"ఎన్నిక పోటీ ఎలా వుంది" అని అడిగిన ఆంధ్రపత్రిక ప్రతినిధికి సమాధానంగా "అప్పుడేమిముందర? ఇంకా నాలుగు రోజులు పోవాలి". "అయితే ఇక కొద్ది రోజులే కదా వున్నది" అని అడిగినదానికి "చివరి రెండు రోజులు చాలవా" అని ఒక ప్రముఖ అతివాద కమ్యూనిస్టు చెప్పిన సమాధానం ఆంతర్యం. చివరి రెండు రోజులలో డాక్టర్ రాయుడు రంగంలో దూకుతాడు అని ఆశ ఏమో అనిపిస్తోంది.

డాక్టర్ రాయుడు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అభ్యర్థికి ప్రచారం చేస్తున్న ఒకానొక ప్రముఖ ప్రతిపక్ష పార్టీ నాయకుడు ఒకరు ఇటీవల చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన ఇప్పటికీ ఆ పార్టీ అభ్యర్థి గెలుపుకు ఆశపడుతున్నారు. కాబట్టి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి ఓడిపోవటం, ఈ ప్రతిపక్షాలవారు ఎలాగు ఓడిపోతారు కనుక ఆయన్ను ఆపక్షం వారు బలపరచటం చేస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రముఖ అతివాద కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు సుందరయ్య, నాగిరెడ్డి ఈ నియోజక వర్గంలో 26 నుండి 29 వరకు పర్యటన చేయగలరని అందర్భంలో

లేపాక్షిదేవాలయం అభివృద్ధికి కేంద్రం పురాతత్వ శాఖనుండి సహాయం

సమాచారశాఖమంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీహామీ

అనంతపురం, మే 26 : లేపాక్షిలోని పానపనేశ్వర దేవాలయం అభివృద్ధి విషయంలోను, కుడ్యచిత్రాల పరిరక్షణ విషయంలోను కేంద్ర ప్రభుత్వానికి, పురాతత్వ శాఖవారికి త్రాస్తామని సమాచారశాఖమంత్రి శ్రీ కొండా లక్ష్మణబాపూజీ హామీ ఇచ్చారు.

రాజ్యాంగం లౌకిక స్వభావం దృష్ట్యా తమ శాఖ తరపున దేవాలయానికి ఆర్థిక సహాయం సమకూర్చే విషయంలో మంత్రి సిద్ధాయతను వెల్లడించారు. తిరుమల తిరుపతి దేవస్థానం లాంటి ప్రఖ్యాత దేవాలయ నిధులను ఇటువంటి దేవాలయాల అభివృద్ధికి సద్వినియోగపరచినట్లు కూడా ఆయన వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ఇనరంజంధ సమాచార శాఖమంత్రి శ్రీ కొండా లక్ష్మణబాపూజీ ఇటీవల శాసనసభ్యులు శ్రీ జి.సి. వెంకన్న, శ్రీ కె. అంజినరెడ్డి, మాజీ ఎం.ఎల్.ఏ. శ్రీ కొదారి లతో కలసి చరిత్రాత్మక స్థలం, యాత్రా కేంద్రం అయిన లేపాక్షిని సందర్శించారు. జిల్లా కలెక్టర్ శ్రీ ప్రభాకరరావు ఐ.ఎ.ఎస్., సబ్‌కలెక్టరు శ్రీ టి.ఎస్. రత్నం ఐ.ఎ.ఎస్., కలెక్టరు పర్సనల్‌అసిస్టెంట్ శ్రీ జియాసుల్ అఖిఎయిన్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు శ్రీ పైడి వెంకటేశ్వర్లు మంత్రి వెంట ఉన్నారు.

లేపాక్షిలోని నిశ్శబ్ద గృహంవద్ద శ్రీ కొండా లక్ష్మణ్‌కు వారి సతీమణికి శ్రీమతి సరస్వతీదేవి ఇ.ఐ. (డబ్ల్యు.సి.డబ్ల్యు) కొడిగెన పాల్గి, శ్రీ ఎల్. వెంకటనారాయణప్ప (లేపాక్షి గ్రామపంచాయితీ అధ్యక్షుడు) పుష్పమాలా లంకృతులు చేశారు.

అక్కడికి చేరిన వెంటనే మంత్రిగారు శాసనసభ్యులు, సమాచారశాఖకు సంబంధించిన ఉద్యోగులను సమావేశపరచి లేపాక్షిలోని యాత్రికుల విశ్రాంతి గృహమును శీఘ్రంగా అభివృద్ధి చేసే విషయంలో ఉత్తర్వులు జారీచేశారు.

మధ్యాహ్నం మంత్రిగారు లేపాక్షిలోని చరిత్రాత్మకమైన పానపనేశ్వర దేవాలయాన్ని సందర్శించారు. తర్వాతనాంతరము మంత్రి దేవాలయం నాట్యశాలలో పద్మశ్రీ కల్వారి సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగిన సభలో మాట్లాడారు.

సభ ప్రార్థనతోనూ, శ్రీ ఎల్. వెంకటనారాయణప్పచే విజ్ఞప్తి సమర్పణతోనూ ప్రారంభమైంది. మంత్రిగారిని అభినందించటంతోపాటు ప్రజల ఇబ్బందులు శీఘ్రంగా పరిష్కారం అయ్యేందుకు వీలుగా సమాచార శాఖ పునర్నిర్మాణమునకు చైతన్యవంతమైన మార్పులు ఆ విజ్ఞప్తిద్వారా సూచించబడినవాయి.

ఉరవకొండనుంచి శాసనసభ్యులు, తిరుపతి దేవస్థాన సభ్యులు అయిన శ్రీ జి.సి. వెంకన్న సమాచారశాఖ పునర్నిర్మాణానికి మంత్రిగారు చేసిన కృషిని అభినందించి, దేవాలయాలోని విగ్రహాలు హిందూమతంలోని వివిధ మతాలు, శాఖల సమన్వయాన్ని ప్రతిబింబిస్తూ ఉంటాయని అన్నారు. దేవాలయం కళను, శిల్పాన్ని ప్రశంసించి వీరికి ఆధ్యాత్మిక అభ్యున్నతికైననే సౌఖ్యం, శాంతి ఆధారపడి ఉంటాయని అన్నారు.

శాసనసభ్యుడు శ్రీ కె. అంజినరెడ్డి మాట్లాడుతూ, కళలు, శిల్పము, దేవాలయం అభివృద్ధికి అనువైన వాతావరణం ఉన్న లేపాక్షిలో లలితకళల పాఠశాలను ప్రారంభించాలని మంత్రిగారికి సూచించారు. ప్రచారం పట్ల పెట్టిద్వారా చరిత్రాత్మకమైన ఈ దేవాలయం అభివృద్ధికి చేయగలిగిన సహాయం పూర్తిగా చేయించాలని, హిందూపురంనుండి లేపాక్షికి ప్రత్యేక బస్సు సర్వీసు నడపాలని మంత్రికి ఆయన విజ్ఞప్తిచేశారు.

విజ్ఞప్తికి సమాధానం ఇస్తూ, లేపాక్షి దేవాలయంలో లలితకళల పాఠశాల ప్రారంభము చేయటానికి పూర్తిగా సహాయం చేస్తామని మంత్రి శ్రీ కొండా లక్ష్మణ బాపీ ఇచ్చారు. లేపాక్షి దేవాలయం అభివృద్ధికి తిరుపతి దేవస్థానంనుండి కొంత ధనమును మళ్లింపజేయటానికి కృషి చేయవలసినదిగా శ్రీ జి.సి. వెంకన్నకు విజ్ఞప్తి చేశారు. లేపాక్షిలో లలితకళల పాఠశాల ప్రారంభించే విషయమై హృదయపూర్వకమైన సహకారము ఇవ్వగలని శ్రీ కె. అంజినరెడ్డిని కోరారు.

లేపాక్షి దేవాలయం ప్రాముఖ్యం గూర్చి వివరిస్తూ లేపాక్షి దేవాలయం గూర్చి సచివాలయంలో నిర్వహించబడిన నాటక పోటీలకు హాజరైనప్పుడు ఈ దేవాలయాన్ని దర్శించాలనే కోరిక కలుగుతుందని మంత్రి చెప్పారు.

దేవాలయం శిల్పకళను ప్రశంసించి ఆయన శిథిలమైన చిత్రాలను పునరుద్ధరించాలని దేవాలయాన్ని దర్శించే యాత్రికులకు సహాయం చేసేందుకు ఒక సదస్సు ఏర్పరుచుని నిర్మించాలని సూచించారు. దేవాలయం, దేవాలయంలోని చిత్రాల అభివృద్ధి విషయంలో కేంద్రప్రభుత్వంతోను, పురాతత్వశాఖతోను సంప్రదిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

పవిత్రతవలన, ఆ దేవునియందు విశ్వాసము వలన దేశం మూలమూలలనుంచికూడా యాత్రికులను, భక్తులను,తిరుమల అక్షిస్తున్నదనీ, ఏ యుగంలోనైనా ప్రజలయొక్క సర్వతో ముఖాభివృద్ధికి ఏదో రూపంలో విశ్వాసం ఉండటం అవసరమనీ, హిప్పాక్రసీనే లాంటి శాస్త్రజ్ఞుడుసూడా అనేక దేశాలు చంద్రమండలం చేరుకోవాలని యత్నిస్తున్న ఈ రాకెట్ యుగంలోకూడా విశ్వాసం అవశ్యకతను ఉద్ఘాటించాలని మంత్రి చెప్పారు.

దేవాలయ నిర్మాణంలో శ్రీ విరుపన్న నిస్వార్థ సేవను ప్రశంసించి ఈ దేవాలయం ప్రాముఖ్యతను గూర్చి వివరిస్తూ ప్రచారం ఇవ్వటానికి సమాచారశాఖ తరపున మంత్రి పి ఇస్తారు. 24వ తేదీన తిరుపతిలో జరిగే సమావేశములో ఈ విషయాన్ని ప్రస్తావించి లేపాక్షి దేవాలయానికి శ్రీ జి.సి. వెంకన్న సహకారంతో సహాయం సంపాదించే సూత్రాలను చర్చిస్తామని హామీ ఇచ్చారు.

చివరలో మంత్రి వారాలయొక్క ప్రధాన స్థానమును సందర్శించారు.

పర్యాటక శ్రీ కుప్పుస్వామి సుబ్బరాయుడు దేవాలయం అభివృద్ధికి సహకారం అందించవలసినదిగా మంత్రిని అర్థించి, లేపాక్షి యాత్రాకేంద్రంగా అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టవలసిందిగా మంత్రిని కోరారు.

లేపాక్షి గ్రామసర్పంచయిన అప్పన్నను శ్రీ ఎన్. వెంకటనారాయణప్ప పరిచయమును చేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ యూనెస్ 23 న ఆస్ట్రేలియా సందర్శించి ప్రధాని శ్రీ హెరాల్డ్ హోల్ట్ సతీమణి శ్రీమతి జీనాహోల్ట్‌ను, ఆమె మనుమరాలిని కలుసుకొన్నారు

శ్రీ కె. శరగోపాచార్యుల కళధ్యేయం

తిరుపతి సంస్కృత కళాశాల ఆచార్యులు

తిరుపతి, మే 26 : శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాలలో వ్యాకరణ విశారదా విశిష్టాద్వైతాచార్యులు, షష్ఠి శాస్త్రి పండితులు, సుప్రసిద్ధ ప్రవచనకారులు శ్రీ కె. శఠగోపాచార్యులు గారు ఈ నెల 20వతేదీన మద్రాసులో నాలంతరి హైత్ సర్వోన్నత వైద్య శాలలో కాలధర్మం చెందారు. వీరి వయస్సు సుమారు 52 సంవత్సరాలు.

శ్రీ శఠగోపాచార్యులు రక్తపు పోటు తోను, బ్లడ్ యూరియాతోను (రక్తంలో మూత్రం కలిసి పోటు విపరీత వ్యాధి) కొంత కాలంగా బాధపడుతున్నారు. చికిత్స కోసం పై ఆస్పత్రిలో చేరారు.

వీరు విశిష్టాద్వైతంలో కుప్పు గ్రంథాలు రచించారు. శ్రీ వేదాంత దేశికుల్ తాత్పర్యశతకం మొదలయిన గ్రంథాలకు గొప్ప వ్యాఖ్యలు వ్రాశారు. సంస్కృతాంధ్ర తమిళాలలో అనర్గళంగా ఉపన్యసించేవారు. విశిష్టాద్వైత కోశ సంపాదక వర్గంలో సభ్యులు.

తిరుపతిలోని కేంద్రీయ సంస్కృత విద్యాపీఠంలో మూడు సంవత్సరాలు శాస్త్రాచార్యులుగా పని చేశారు.

వీరికి తల్లిగారు, భార్య, ముగ్గురు కుమారులు బిడుగురు కుమార్తెలు ఉన్నారు.

——:o:——

మందసాలో కాంగ్రెస్ శిక్షణా శిబిరం

మందసా, మే 26 : గత 17, 18 తేదీలలో మందసా బ్లాకు కాంగ్రెసు శిక్షణా శిబిరం ఇక్కడ నిర్వహించారు. శ్రీ మజ్జి తులసీదాసు ప్రిన్సిపాలుగా వ్యవహరించారు. మందసా జమీందారు ప్రారంభోత్సవం చేశారు. హరిజన, గిరిజన, విద్యార్థి, వాణిజ్య, కార్మికవర్గాలవారు పెక్కుమంది శిబిరానికి హాజరయినారు. మహిళలుకూడా హాజరయినారు.

రాజకీయ పరిస్థితి, ప్రజాస్వామ్యం మొదలయిన అంశాలను శ్రీ జి.సి. కొండయ్య వివరించారు. శ్రీయుతులు వి. జగన్నాథం, సి. హెచ్. శ్యామలరావు, ఎం. శివకామయ్యలుకూడా ప్రసంగించారు.

——:o:——

టెలిఫోన్స్ పరికరాల మార్పు : అధికారి విజ్ఞప్తి

విజయవాడ, మే 26 : టెలిఫోను కనెక్షన్లకు అవసరమైన స్టగ్గులు మొదలైన యంత్ర పరికరాలను ఒకచో నుండి మరొక చోటికి మార్చాలంటే యిప్పటివలె టెలిగ్రాఫ్ శాఖ డివిజనల్ ఇంజినీయరుకు కాక యిక ముందు సబ్ డివిజనల్ ఆఫీసరు టెలిఫోన్లకు అర్జీలు పంపవలసిందిగా విజయవాడ టెలిఫోన్సు శాఖ అధికారి తెలియచేస్తున్నారు.

రాష్ట్రంలో దాన్యాక పోటీకు కొత్త సంస్థ ఏర్పాటు

—మంత్రి శ్రీ రాపాటిలింగరాజు వివరణ

"ఆంధ్రప్రభ" (ప్రతినిధి)

హైదరాబాద్, మే 27: ఆంధ్రప్రదేశ్ లో ధర్మప్రబోధానికి ధర్మప్రతిష్ఠానము అనే నూతన వ్యవస్థ జూన్ మాసంలో స్థాపింపబడు జరుగుతుందని దేవాదాయ శాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు తెలియచేశారు.

తిరుపతిలో జరిగిన పండిత సమావేశానికి దాదాపు 3 వందల సుప్రసిద్ధ విద్వాంసుల వద్దనుండి, పండితులు చేత రాష్ట్రంలో ధర్మప్రబోధం జరిపించడానికి ధర్మ ప్రతిష్ఠానము నిబంధనలు రూపొందించడానికి జూన్ ఆలు రోజు నేరీని అధికారులతో తాము సమాలోచనలు చేయనున్నామని మంత్రి తెల్పారు. వేద శాస్త్రాలలో ధర్మ ప్రబోధంలో నిష్ణాతులయిన పండితుల జాబితా ఒకటి తయారు చేయబడుతుందని ఆయన అన్నారు. దేశంలో ధార్మిక నీతి ప్రబోధం, ఆచరణ ఎంతో అవసరమైందని ఆయన చెప్పారు.

——:o:——

మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు

హైదరాబాదు, మే 27 : రహదార్ల శాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు జూన్ 1వ తేదీన విమానంలో ఢిల్లీ వెడతారు. జూన్ 4వ తేదీన హైదరాబాద్ తిరిగి వస్తారు.

మంత్రి శ్రీ గురుమూర్తి

హైదరాబాదు, మే 27 : పరిశ్రమల మంత్రి శ్రీ జి. వి. గురుమూర్తి మే 31వ తేదీన విమానంలో బెంగుళూరు వెడతారు. జూన్ 2వ విమానంలో ఢిల్లీ వెళ్లి 5వ తేదీకి తిరిగి వస్తారు.

రాష్ట్ర గవర్నర్

హైదరాబాదు, మే 27 : రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్, 29 వ తేదీన మద్రాసు వెడతారు. అక్కడ నుంచి తిరుపతి వెడతారు. 30వ తేదీన శ్రీ వేంకటేశ్వరుని సందర్శిస్తారు. అక్కడ నుంచి పోర్టబ్లెయిర్ కు వెడతారు. జూన్ మొదటి తేదీన చిత్తూరు వస్తారు. మరుసటి రోజు తిరుపతికి వస్తారు. అక్కడ నుంచి మద్రాసు చేరి మూడవ తేదీన భద్రకుడు వస్తారు.

గ్రామ గ్రామానికి జనసంఘం సిద్ధాంతం

సుందర్ సింగ్ భండారీ వివరణ

అనంతపురం, మే 27 :

కచ్ సమస్యను సుప్రీంకోర్టుకు నివేదించాలని జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందర్ సింగ్ భండారీ మొన్నరాత్రి బళ్ళారి పేర్కొన్నారు.

భారత భూభాగాన్ని పాకిస్తాన్‌కు దత్తం చేయడాన్ని ప్రజలు సహించరాదన్నారు. ప్రతి అంగుళంమేర భూమినికాపాడుకోవడానికి అందోళన చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

గవర్నర్ సమావేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడినంతమాత్రాన కేంద్రం గడ్డిగరిగుతున్నదని శ్రీ భండారీ అన్నారు. హర్యానా, పంజాబ్ ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమిపాలైనా, ఆ రాష్ట్రాలలో నిరాశ వెంటడం తప్పదు. ఏ సిద్ధాంతం లేకుండా పార్టీ విడిపోయి పాటకోసం ఢిల్లీలో కృషి చేయడం జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాలకు జనసంఘ్ ఉద్యమం త్వరలో విస్తరిస్తుందని చెప్పారు.

పార్టీ నిధికి జిల్లా సభ్యత్వం రు 12501 లు శ్రీ భండారీకి సమర్పించారు.

——:o:——

సత్తెనపల్లిలో గడియారం స్తంభం

సత్తెనపల్లి, మే 25: సత్తెనపల్లిలో నాలుగుబజార్లకూడలి వ్యాపార కూడలి స్థలంలో సుమారు 20వేల రూపాయల ఖర్చుతో గడియార స్తంభమును వెంకట్రావుదాసు 22వ తేదీన శ్రీ మద్ది సుదర్శనం యం. పి. శంకుస్థాపన చేశారు. ఆర్యవైశ్య యువజన సంఘాధ్యక్షులు శ్రీ అప్పం నరసింహారావుఅధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ కపిలవాయి రామారావు ప్రసంగించారు. శ్రీ నెలుగూరి వెంకటేశ్వర్లు గ్రామాభివృద్ధి అభివృద్ధికి పిలుపిచ్చారు. గడియార స్తంభానికి పెద్దలు శ్రీ అప్పం కృష్ణమూర్తి, నాయుడుగుంట్ల సుబ్బారావు, పిట్టమూర్తి శ్రీ హనుమంతు భాస్కరరావు, శ్రీ రామిశెట్టి కోటయ్యలు ఒక్కొక్కరు 2500 —లు చొప్పున విరాళం నిచ్చినందులకు సత్కరించారు. శ్రీ మద్ది సుదర్శనం యం. పి. శక్తి వంచనలేకుండా సహాయం చేస్తామన్నారు. నాయకులకు శ్రీ పట్టాభి సత్యనారాయణ, ప్రజల రాధాకృష్ణమూర్తి, మద్ది అదినారాయణ, కొప్పురావూరి రాములు యక్కంటి శేషగిరి పురాలు మొదలగువారు ఘన సత్కారం చేస్తారు.

శ్రీ శిఖామణి సాంబశివరావు వందనము లిచ్చిన పెద్దలకు కృతజ్ఞతాభివందనములు చేస్తారు.

——:o:——

హైదరాబాద్‌లో చాలల శిబిరం

గుంటూరు, మే 25: గుంటూరు బాలల సంఘ కేంద్రంవారి ఆధ్వర్యంలో కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ ఆర్థిక సహాయంతో యీ సంవత్సరం హైదరాబాద్‌లో మేనెల 26వ తేదీ నుండి 50 మంది బాలబాలికలకు వేసవి శిబిరం నిర్వహించారు. శిబిరం బాలకేంద్రం కార్యదర్శి శ్రీ బి. కె. విశ్వేశ్వరరావు నాయకత్వంలో జూన్ 8వ తేదీ వరకు హైదరాబాదు నాంపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తారు.

——:o:——

శ్రీ సంజీవరెడ్డి

హైదరాబాదు, మే 27 : లోక్ సభ సభ్యుడు శ్రీ నీలం సంజీవరెడ్డి మే 29వ హైదరాబాద్‌కు వచ్చి 31వ తేదీన బెంగుళూరు వెళతారు.

శ్రీ సంజీవరెడ్డి జూన్ 16వ బాటిక్ ఎమెరిటస్ విద్యార్థుల పెళ్లి జూలై 11 తేదీన తిరిగి వస్తారు.

నుదికొట్కూరులో 8 బాంబులు, రివాల్వర్‌లు స్వాధీనం

పోలీసులచే అరుగురి అరెస్టు

కర్నూలు, మే 26: నందికొట్కూరులో పోలీసులు 8 చేతి బాంబులను, రైఫిళ్లను తేని ఒక రివాల్వర్‌లను స్వాధీనం చేసుకున్నట్లు, యీ సందర్భంగా అరుగురిని అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

ఈ నెల 24న నందికొట్కూరులో గ్రామ సర్పంచ్ శ్రీ బి. జయరామయ్య, ఆయన సోదరుడు తూడిపర్తి వాసియైన ఒక వ్యక్తిని పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించారని, పోలీసులు ఆ వ్యక్తి వద్దనుండి మూడు చేతిబాంబులు స్వాధీనం చేసుకున్నారని తెలుస్తోంది.

ఈ సమాచారము తెలిసి కర్నూలు నుండి డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జె. ఎ. సత్తార్‌సాహెబ్ ఆదనపు పోలీసు బలంతో నందికొట్కూరుకు వెళ్ళారు. పట్టుబడిన వ్యక్తివద్దనున్న ఇద్దరు ఇండ్లను పోలీసులు వెదికారు. ఫలితంగా ఒక ఇంటిలో రెండు చేతిబాంబులు, ఒక రివాల్వరు, మరొక ఇంటిలో మూడు చేతిబాంబులు దొరికాయని తెలుస్తోంది.

పోలీసులు కేసులు నమోదు చేసుకున్నారు. దర్యాప్తు జరుగుతున్నది. (స్వ.వి.)

మీగడతరక్టని పాలసప్లయి

జంటనగరాలవారికి

పాలసరఫరా అధికారి విజ్ఞప్తి

విజయవాడ, మే 26 : పాలసరఫరాశాఖ వారు ఈనెల మొదటితేదీనుంచి హోమోజనైజేషన్ లేని ఒక కొత్తపద్ధతి ప్రారంభించారని జంటనగరాలలో పాలవినియోగదారులకు తెలియచేస్తున్నారు.

ఇలా చేయడంవల్ల పాలు త్వరగా చల్లగుమవుతాయి. పిల్లలు ఇంటి పాలు ఎప్పుడూ సరంగా ఉంటాయి.

పెరుగు బదులుగానే ఉంటుంది. పిగడ పెరుగడు. అందువల్ల పాలు తరకట్టవు. పాలు చిక్కగా ఉంటాయి. పాలు వేడిచేసిన తరువాత పిగడ తరక కట్టనందున చిలికి వెన్న తీయడానికి అవకాశంలేదు. అయితే యీ పాలలోనే వెన్న అంతర్భాగమై ఉంటుంది. ఈ పాల రుచిగలవని, జీర్ణమయినవని వినియోగదారులకు తెలియజేస్తున్నాము.

67 వేల ఎకరాలలో ఇతోధికంగా పంటలు

శ్రీకాకుళం జిల్లా కార్యక్రమం: 10 వేల కొబ్బరి మొక్కలు నాటే పథకం

శ్రీకాకుళం, మే 27 : జిల్లాలో 67 వేల ఎకరాలలో ఆహారోత్పత్తి పథకము కృషి చేయాలని జిల్లా అధికారులు నిర్ణయించారు.

ఖరీఫ్ పంట కాలంలో ఎనిమిది వందల ఎకరాలలో ఎడిటి 27 కొత్త పరిపంగాలను చేయాలని అదు వేల ఎకరాలలో ఎస్. ఆర్. జి. పరిపంగడాన్ని చేయాలని నిర్ణయించారు.

స్వాధీన పథకం క్రింద వేలు ఎకరాలలో రేగడి, 500 ఎకరాలలో గోధుమచేస్తారు.

పది వేల కొబ్బరి మొక్కలు ఖరీఫ్ పంట గడంలో నాటుతారు. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల కోసం 30 వేల కొబ్బరి మొక్కలను బారువా నర్సరీ కేంద్రంలో పెంచుతున్నారు.

రెండు లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం కలుగుతూరు చేశారు. 68 వేల ఎకరాలకు డ్రెయినేజీలకు నివారణకు కార్యక్రమం రూపొందించారు.

ఎరువులు విరివిగా సప్లయి చేయడానికి కృషి జరుగుతున్నది. ఇవి మార్కెటింగ్ సొసైటీ ద్వారా ఖరీఫ్ పంట కాలానికి అమ్మకం అవుతాయి.

——:o:——

విజయవాడ, మే 27 : రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ సూపర్‌వైజర్ల సంఘం 12వ వార్షిక సర్వసభ్య సమావేశం జూన్ 9వ తేదీన సికింద్రాబాద్‌లో జరుగుతుంది. ఎన్నికలు జరుగుతాయి. సంఘం భవిష్యత్కార్యక్రమానికి తుదిరూపం యిస్తారు.

సంఘం మేనేజింగ్ కమిటీవారు ఈనెల 25న బరకత్‌పురాలో సమావేశాన్ని ఏర్పాటు జరిగారు చేసారు.

ఉపాధ్యాయుల రిక్రూట్‌మెంటు తగదు

ముఖ్యమంత్రికి సింగరాజు రామకృష్ణయ్య విజ్ఞప్తి

నెల్లూరు, మే 27 : 1967 సం అదనపు యిచ్చిన ఉపాధ్యాయులను అర్హులవారని, కొత్తగా ఎవరిని నియమించరాదని, ఉపాధ్యాయ విద్యార్థుల నిష్పత్తి 1:30 గ ఉండాలని ఎమర్జెన్సీ చేసిన సభ్యత్వం విద్యావ్యవస్థకి ఒకవిధమైనదిగా పరిణమిస్తున్నదని శాసన మండలి సభ్యులు శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉపాధ్యాయ అనేవి తగ్గించడానికి నిండిందిన వివరాలు తమకు లేవని ప్రభుత్వ ప్రతినిధి స్పష్టపరచినారు. ఏ లెక్కనికి ఎంతమంది ఉపాధ్యాయులు కావాలి అన్నది కూడా తెలియదు. హైకోర్టులో అనేక రిట్ దరఖాస్తులలో స్టే యివ్వడం వీటి అన్నింటివల్ల ఎంత మంది ఉపాధ్యాయులకు యిబ్బంది కలిగేదీ తెలియదు.

అందువల్ల ఇట్టి అనిశ్చిత పరిస్థితిలో యీ తొందరపాటు నిర్ణయం తీసుకోవడం పాఠశాల పరిపాలన విషయంలో సమస్యలు చిక్కులకు దారితీస్తుందని శ్రీ రామకృష్ణయ్య పేర్కొన్నారు.

ఉపాధ్యాయ విద్యార్థుల నిష్పత్తిని పెంచుతర్యలతో ముడిపెట్టడం ఆర్థరహితమన్నారు.

మొట్టమొదటి ఉత్తర్వులు ప్రభుత్వం సంప్రదించు కున్నందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తపరచారు.

ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ఉత్తర్వును, ఉపాధ్యాయుల తగ్గింపు ఉత్తర్వును ఇవ్వవలసిందిగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు.

ఉద్యోగులం-ఉద్యోగాలు

హైదరాబాదు, మే 27 : శ్రీ టి. వేదాంతం (డిప్యూటీ కమిషనర్, కమర్షియల్ పన్నులు, తెలంగాణ) వరంగల్లు జిల్లా కలక్టరు బదిలీపై, మరియు శ్రీ ఎం. ఎ. హమీద్ స్థానే నియమింపబడ్డారు. శ్రీ హరిప్రసాద్ పన్నులు డిప్యూటీ కమిషనర్, ఆహార పదార్థాలు శాఖలో ఎక్స్— అఫీషియో డైరెక్టరుగా శ్రీ ఎం. గోపాల కృష్ణన్ స్థానే నియమింపబడ్డారు.

శ్రీ ఆర్. కుప్పుస్వామి, కోరాపుట్ నూతన జిల్లాకు మేనేజింగ్ డైరెక్టరుగా ఈ నెల 23 నుండి 19 రోజుల సెలవు మంజూరు చేశారు.

వ్యాయామోపాధ్యాయ శ్రీ ఎస్. కుమారయ్యకు జూన్ 10 నుండి జూలై 9 వరకు సెలవు మంజూరు అయినది.

శ్రీ ఎం. సి. సుబ్బారాయుడు, కమర్షియల్ టాక్స్ ఆఫీసరు (హైదరాబాద్ 6వ సర్కిల్) కమర్షియల్ టాక్స్‌లో అసిస్టెంటు కమిషనర్‌గా నియమితులైనారు. హైదరాబాద్‌లోని సేల్స్‌టాక్స్ ఆఫీసర్ (ట్రిబ్యునల్) గా ప్రస్తుతం పనిచేస్తున్న శ్రీ టి. సత్యనారాయణ స్థానే నియమింపబడ్డారు.

(రిటైర్డ్ ఫిలిప్ రుమాలో, డిప్యూటీ కలక్టరు సెలవు నుండి రాగానే నాగార్జున సాగర్ ప్రాజెక్టు, గుంటూరులో స్పెషల్ డిప్యూటీ కలక్టరు (ఎల్ ఎ)గా నియమించబడ్డారు.

శ్రీ ఎ. ఎస్. వి. ప్రసాదరావు, కృష్ణా జిల్లాలో మూడవ తరగతి మేజిస్ట్రేట్‌గా నియమించబడ్డారు.

శ్రీ ఎస్. వి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి పశ్చిమ గోదావరి జిల్లాలో మొదటి తరగతి మెజిస్ట్రేటుగా నియమితులైనారు.

మార్కెట్ ధరలు

విజయవాడ సిస్టెంటు డైరెక్టరు వేసి అందచేసిన 25 5 68 నాడు ఉత్పత్తిదారులమంద కొనుగోలుచేసిన వ్యవసాయ పంటల చోక ధరల —క్వింటాళ్లు ధరల — క్వింటాలుఅనగా 100కిలోల గామములు లేదా 220 పౌండ్ల పాలల పంట, ఉరుములు మొదలగు ధరలురూపాలు. పైసలలో,

ధాన్యం:

సంబర	55—00
జి. ఎ. ఎ. 24	55—00
యస్. కె. కె.	55—00
కిచిడి	55—00
నువ్వులు	55—00
మొవనవాలు	55—00
మొలకొలుకులు	55—00
[illegible]	46—00

బియ్యం:

సంబర	86 42
జి. ఎ. బి. 24	86 42
కిచిడి	86—42
యస్. కె. కె.	86—42
నువ్వులు	86 42
మొవనవాలు	86 42
మొలకొలుకులు	86 42
[illegible]	72—69

జనసనారు:

విజయనగరం	1వ రకం	—
	2వ రకం	—
	3 రకం	—
తమదాలవలస	1వ రకం	106—6
	2వ రకం	102 33
	3వ రకం	97 33
కలకత్తాలో:	[illegible]	128—61

వేరుశెనగ కాయలు:

విజయవాడ	—
తెనాలి	—
విజయనగరం	—
అనంతపురం	—
చిత్తూరు	79 0
కడప	—
తమదాలవలస	95—04
నుదికోట్కూరు	82—60
నంద్యాల	91—25
ఆదోని	92—12

వేరుశెనగ పప్పు:

చిత్తూరు	118 00
కడప	—
విజయవాడ	—
నంద్యాల	122 92
విజయనగరం	126—00
ఆదోని	136—00
తమదాలవలస	—
నుదికోట్కూరు	125—00

మిల్లు పప్పు:

సంబర	86 42
జి. ఎ. బి. 24	86 42
కిచిడి	86—42
యస్. కె. కె.	86—42
నువ్వులు	86 42
మొవనవాలు	86 42
మొలకొలుకులు	86 42
[illegible]	72—69

జనసనారు:

విజయనగరం	1వ రకం	—
	2వ రకం	—
	3 రకం	—
తమదాలవలస	1వ రకం	106—6
	2వ రకం	102 33
	3వ రకం	97 33
కలకత్తాలో:	[illegible]	128—61

వేరుశెనగ కాయలు:

విజయవాడ	—
తెనాలి	—
విజయనగరం	—
అనంతపురం	—
చిత్తూరు	79 0
కడప	—
తమదాలవలస	95—04
నుదికోట్కూరు	82—60
నంద్యాల	91—25
ఆదోని	92—12

వేరుశెనగ పప్పు:

చిత్తూరు	118 00
కడప	—
విజయవాడ	—
నంద్యాల	122 92
విజయనగరం	126—00
ఆదోని	136—00
తమదాలవలస	—
నుదికోట్కూరు	125—00

మిల్లు పప్పు:

విజయవాడ	115—00
రాజమండ్రి	110—00
విజయనగరం	—
తమదాలవలస	103—00
పార్వతీపురం	—
ఒంగోలు	122 00
గుంటూరు	112—00

పిసలు:

విజయవాడ	104—00
రాజమండ్రి	110—00
గుంటూరు	105—00
విజయనగరం	—
తమదాలవలస	104—00
పార్వతీపురం	112—00

శనగలు:

విజయవాడ	85—00
గుంటూరు	91—50
విజయనగరం	—
పార్వతీపురం	—

జీడిపప్పు:

టిపాలెం అమెరికన్ రకం	104—45
ఇండియన్	900 00
బద్దలు	818 18
ముక్కలు	636—36

పౌరాలు:

అమెరికన్	979—0
బద్దలు	207—27
ముక్కలు	545—45

బెల్లం—1 వ రకం

అనకాపల్లి	207 50
హిందూపురం	220 00
చిత్తూరు	188 00
తాడేపల్లి గూడెం	—
కడప	200—00

2వ రకం:

అనకాపల్లి	189—5
హిందూపురం	210 00
చిత్తూరు	151 00
తాడేపల్లి గూడెం	—
కడప	180 00

3—వ రకం:

అనకాపల్లి	166 50
హిందూపురం	195 00
చిత్తూరు	139—00
తాడేపల్లి గూడెం	—
కడప	160—00

వనుపు—కొమ్ములు.

[illegible]	—
కడప	210—00

దుంపలు.

[illegible]	—
[illegible]	205 00

పచ్చిమిర్చి—లావురకం:

విజయవాడ	—
ఏలూరు	0—00
రాజమండ్రి	—

పచ్చిమిర్చి—సన్నరకం:

విజయవాడ	75—00
ఏలూరు	55—0
రాజమండ్రి	50 0

నువ్వులు: ఎర్రవి నల్లవి

[illegible]	3—3[illegible]	133—33

చింతపండు.

|

భారత, ఆస్ట్రేలియా దేశాల మధ్య సన్నిహిత సహకారం

శ్రీమతి ఇందిరా గాంధి పర్యటన ఫలితం

సిడ్నీ, మే 27:

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తమ ఆస్ట్రేలియా పర్యటనవల్ల కొన్ని ఫలితాలను సాధించగలిగామన్న సంతృప్తితో నేడు ఇక్కడి నుండి న్యూజిలాండ్‌కు బయలుదేరి వెడుతున్నారని ప్రధాని వెంట పర్యటించిన పి. టి. ఐ. ప్రతినిధి తెలియజేస్తున్నాడు. భారత, ఆస్ట్రేలియాల మధ్య సన్నిహిత-ప్రధానంగా ఆగ్నేయాసియా వ్యవహారాలపై - సహకారానికి ప్రధాని యీ పర్యటనలో పునాదులు వేయగలిగారు.

ఆగ్నేయాసియాలోని చిన్న రాజ్యాలకు భద్రతనిచ్చి, విశ్వాసాన్ని కలుగ జేయడంలో భారత, ఆస్ట్రేలియాలు తోడ్పడగలవని ఆస్ట్రేలియా నాయకులకు శ్రీమతి గాంధి నచ్చజెప్పగలిగారు. ఆగ్నేయాసియా ఆర్థికాభివృద్ధికి సంబంధించి ఎక్కువ అనక్తి కనబరచడంలో భారత దేశపు చిత్తశుద్ధిని కూడా శ్రీమతి గాంధి నిరూపించారు.

ఆగ్నేయాసియా దేశాల అభివృద్ధికి సాంకేతిక సహకారం యివ్వడానికి, సమిష్టి పరిశ్రమలలోనూ శిక్షణా సదుపాయాలు ఏర్పాటు లోనూ పాల్గొనడానికి శ్రీమతి గాంధి భారతదేశ సంసిద్ధతను తెలియజేశారు.

హిందూమహా సముద్ర ప్రాంతం నుంచి 1971లో బ్రిటిష్ సైనిక దళాలను ఉపసంహరించడంవల్ల ఏర్పడే ఖాళీని బయటి దేశంఎవరీ భర్తీ చేయడం భారతదేశ అభిమతంకాదని కూడా ఆస్ట్రేలియా నాయకులకు శ్రీమతిగాంధి స్పష్టం చేశారు.

ఆగ్నేయాసియా వ్యవహారాలలో భారత దేశం ఎక్కువ అనక్తిని తీసుకొనడాన్ని వ్యతిరేకించే ఉద్దేశం తమకేమీ లేదని శ్రీమతి గాంధికి ఆస్ట్రేలియా నాయకులు హామీ ఇచ్చారు.

ఆగ్నేయాసియా దేశాలు, అభ్యంతరం చెప్పని పక్షంలో, యీ ప్రాంతంలో భారత దేశం ప్రముఖపాత్ర వహించడాన్ని ఆస్ట్రేలియా వ్యతిరేకించదని ఆ దేశ ప్రధాని శ్రీ గార్డన్ తెలిపారు.

ఈ ప్రాంతంలోని దేశాలకు విదేశాల దురాక్రమణలనుంచి, అంతరంగిక విద్రోహాల నుంచి ఉత్తమమైన రక్షణ కలుగ జేయడానికి మార్గం యీ దేశాలను ఆర్థికంగా పటిష్టం చేయడమేనన్న భారతదేశ అభిప్రాయంతో ఆస్ట్రేలియా పూర్తిగా ఏకీభవిస్తోందని శ్రీగార్డన్ క్రిందటివారం కాన్బెర్రాలో భారత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

నమిష్టి ప్రకటనం లేదు

ఆస్ట్రేలియా నాయకులతో శ్రీమతి ఇందిరాగాంధి జరిపిన చర్చలపై సమిష్టి ప్రకటన వెలువడదు కాని ఉభయ దేశాల నాయకుల మధ్య జరిగిన చర్చలలో అనేక విషయాలపై అంగీకారం కుదరడం ప్రధాన విషయమని, అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు.

కాన్బెర్రాలో యీ క్రింది విషయాలపై చర్చలు జరిగినట్లు యీ వర్గాలవారు తెలిపారు. (1)ఆగ్నేయాసియా పరిస్థితి—బ్రిటన్ వైదొలగడం వల్ల ఏర్పడే ఖాళీ, (2) ఈ దేశాల ఆర్థికాభివృద్ధికి ప్రాంతీయ సహకారం. (3) వియత్నాం సమస్య (4) అణ్వస్త్ర వ్యాప్తి నిరోధ ఒప్పందం, (5) అసియాకు, ఆగ్నేయాసియాకుగల చైనా ముప్పు, (6) భారత, ఆస్ట్రేలియాలమధ్య సహకారాభివృద్ధి, ఉభయ దేశాల మధ్య వాణిజ్యాభివృద్ధి.

ఆగ్నేయాసియాకు సంబంధించి శ్రీగార్డన్ ఆస్ట్రేలియ విధానాన్ని యింకా స్పష్టంగా నిర్ణయించుకోలేదు. ఆయన గత డిశంబర్‌లో శ్రీ హెరాల్డ్‌హోల్ట్స్ ఆకస్మికమరణానంతరం ప్రధాన మంత్రి అయ్యారు. అయినప్పటికీ, ఆగ్నేయాసియాలో శాంతి, భద్రతల స్థాపనకే ఆయన ప్రాధాన్యం ఇస్తగురని భావించ బడుతోంది.

శ్రీ గార్డన్ ఇప్పుడు అమెరికా వెళ్ళారు. అక్కడ ఆయన జరిపే చర్చలవల్ల ఆగ్నేయాసియాలో అమెరికా వహించదలచిన పాత్రను గురించి మదింపు చేసుకోగలరు. కాని యీ ప్రాంతంలో భారతదేశం సుస్థిరమైన పాత్రను వహించడాన్ని ఆయన హర్షించగలరని భావిస్తున్నారు.

1971లో బ్రిటిష్ సైన్యాలను ఉపసంహరించిన తర్వాత కూడా, ఫ్లుటు సింగపూర్, మలేసియాలలోగల ఆస్ట్రేలియా సైన్యాలు యీ దేశాలలో ఉండగలవని అనుకుంటున్నారు.

అయితే యీ ప్రాంతం ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యం యివ్వగలరని అనుకుంటున్నారు.

వియత్నాం సమస్యను సంబంధించి ఉత్తర వియత్నాంపై బాంబులు వేయడాన్ని అమెరికా పూర్తిగా నిలిపివేయాలన్న భారతదేశ విధానాన్ని ప్రధానంగా ఆస్ట్రేలియా తెలియజేసింది. ఒప్పందం ప్రకారం వియత్నాం సంప్రదింపులు జరపే స్థితిలో ఉండడన్నారు. బాంబులు వేయడం నిలిపివేసి ఉత్తర వియత్నాం ప్రభావానికి క్రమంగా లొంగిపోగలదన్నారు.

వియత్నాం పోరాటంపై ఒకసారి ఒప్పందం కుదిరినప్పుడు దాని అమలుకు సంబంధించి అన్ని అగ్రరాజ్యాలు, భారత, ఆస్ట్రేలియా సహా దీనికి సంబంధించిన అన్ని దేశాలు పాటు యివ్వాలని కూడా శ్రీమతి గాంధి తెలియజేశారని తెలుస్తోంది.

ఏ దేశమూ, ఏ కూటమీ అలుగక పక్షి ఆసియా ప్రాంతంలో ప్రాబల్యాన్ని సంపాదించడం భారతదేశ అభిమతం కాదని కూడా ప్రధాని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

ఆఖరురోజు కార్యక్రమం

ప్రధాని శ్రీమతి గాంధి [illegible] 200 మైళ్ళ దూరంలో [illegible] విమానంలో వెళ్ళారు. [illegible] గ్రెనెల్ పోషణ కేంద్రం యీ ప్రాంతంలో వుంది. దీనిని ప్రధాన మంత్రి చూశారు.

అక్కడికి చేరేసరికి కొద్దిగా వర్షం, చలిగా ఉన్నప్పటికీ ప్రధానిని చూడడానికి జనం విపరీతంగా వచ్చారు.

ఈ కేంద్రంపేరు 'గూనూ గూనూ' ఇది స్పయిసేట్ అస్త్రి. దీని వైశాల్యం 25 వేల ఎకరాలు. ఇక్కడ 17 వేల గొర్రెలు, ఏడువేల పశువులు ఉన్నాయి.

ఈ ఆస్తిదారు శ్రీ టి. షిల్ట్, ఆయన కుటుంబ సభ్యులతో కలసి శ్రీమతిగాంధి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం యీ ఎస్టేటును కారులో చూశారు. అక్కడి సమస్యలను గురించి శ్రీమతి గాంధి అడిగి తెలిసికొన్నారు.

తర్వాత అక్కడగల రైతులుండే లోనికి వెళ్ళి, వారితో ప్రధాని కబుర్లు చెప్పారు.

ఇక్కడి ప్రతి యింటిలోనూ ఎల్లక్ట్రిక్ కుక్కర్, ఫ్రిజిడేర్, వాటర్‌హీటర్, వాషింగ్ మిషన్ మొదలైన ఆధునాతన పరికరాలన్నీ ఉన్నాయి. ఇంచుమించు ప్రతి యింటికీ ఒక కారు వుంది.

శ్రీమతి గాంధికి పలువురు పుష్పాలను బహూకరించారు.

అక్కడికి సమీపంలోగల గోధుమ, వరి శోధనా కేంద్రాన్ని కూడా శ్రీమతి ఇందిరా గాంధి చూశారు.

ప్రధాని ఆస్ట్రేలియాలో ఆరు రోజుల పర్యటన పూర్తి అయింది. ఈ రోజు ఉదయం యిక్కడి నుంచి బయలుదేరి న్యూజిలాండ్ వెడుతున్నారు.

ఇందిరాగాంధీకి ఆస్ట్రేలియా బహుమతి

సిడ్నీ, మే 25 : భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి ఆస్ట్రేలియా లీగ్‌వారు "రోడ్ నైట్" (ఆస్ట్రేలియాలో దొరికే విలువైన స్పటికరాయి) ని బహూకరించాలనుకున్నారు కాని దాని విలువ, భారత ఎం. పీ.లు విదేశాలలో పుచ్చుకోడగు బహుమతుల విలువకన్నా ఎక్కువ.

కాని యీ 'రాయి' మరెక్కడా దొరకదు. దీనికి రోడ్‌నైట్ "బుక్—ఎండ్స్" (పుస్తకాల్లో గుర్తుకు పెట్టుకునేవి) యివ్వడానికి తీర్మానించి, నేటిరాత్రి ఒక అధికార విందులో వాటిని శ్రీమతి గాంధికి బహూకరించారు.

అసేలియా ప్రధాని అమెరికా పర్యటన

సాన్‌ఫ్రాన్సిస్కో, మే 26 : అమెరికాలో పదు రోజులు పర్యటించడానికిగాను ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి జాన్ గార్డన్ నిన్న రాత్రి ఇక్కడికి వచ్చారు.

ఈయన వాషింగ్టన్‌లో రెండు రోజుల పాటు శ్రీ జాన్సన్‌తోను, విదేశాంగ మంత్రి, రక్షణ మంత్రి మొదలైన ప్రముఖులతో చర్చలు జరుపుతారు.

"ఒరిస్సాలో పలె ఆంధ్రలో భూమి శిస్తులు రద్దుచేయాలి"

సాలూరు రైతుల సభలో రంగా విజ్ఞప్తి

పార్వతీపురం, మే 27: ఒరిస్సాలో భూమి శిస్తు రద్దుచేయడం జరిగిందని, ఒరిస్సా ప్రభుత్వం చూపిన మార్గాన్ని ఆంధ్రప్రదేశ్ అనుసరించి ఫుండవలసిందని సాలూరులోజరిగిన బహిరంగ సభలో శ్రీ ఎన్. జి. రంగా పేర్కొన్నారు.

శ్రీ లచ్చన్న నాయకత్వంగల స్వతంత్ర పార్టీ, బలపరుస్తున్న రాష్ట్రపతిపాన్ సమ్మేళన్‌వారు ప్రారంభించి దలచిన సత్యాగ్రహంలో పరిపిగా చేరవలసిందిగా ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.

1967 భూమిశిస్తు పెంపుదల చట్టం నిబంధనలకు వ్యతిరేకంగా బలవంతంగా శిస్తు వసూలుచేసే స్థానిక రెవిన్యూ అధికారులపై